ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

ఆదివారం | 01 నవంబరు, 2026 | పేజీలు :08

దేశ సమగ్రతకు ఇందిరాగాంధీ చేసిన సేవలు చిరస్మరణీయం

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



ప్రజాపక్షం/భూపాలపల్లి: దేశ ఐక్యత, సమగ్రత, అభివృద్ధి కోసం ఇందిరాగాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. భారత మాజీ ప్రధానమంత్రి, ఉక్కు మహిళ ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఘనంగా నివాళులర్పించారు. శనివారం భూపాలపల్లి నియోజకవర్గం లోని రేగొండ మండల కేంద్రంలో ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఆమె సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, దేశ ఐక్యత, సమగ్రత, అభివృద్ధి కోసం ఇందిరాగాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ప్రధానిగా ఆమె తీసుకున్న కీలక నిర్ణయాలు, పేదలు, రైతులు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం చేపట్టిన కార్యక్రమాలు భారత చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నాయని పేర్కొన్నారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన ఇందిరాగాంధీ ఆశయాలను, సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ సేవలను మరింత విస్తృతం చేయాలి



ప్రజాపక్షం/జనగామ : వ్యవసాయ రంగంలో డిజిటల్ సేవల్ని మరింత విస్తృతం చేయడంతో పాటు రైతులకు ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలను సులభంగా అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అగ్రిస్టాక్ డిజిటల్ వ్యవస్థను సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో అగ్రిస్టాక్ అమలు పై జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా సంబంధిత శాఖల అధికారులతో జిల్లా స్థాయి కమిటి సమావేశం నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డిజిటల్ క్రాప్ సర్వే, ఫార్మర్ రిజిస్ట్రేషన్‌లను అగ్రిస్టాక్‌లో అత్యంత కీలకమైన అంశాలుగీఆ పరిగణించాలన్నారు. రైతుల ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం అగ్రిస్టాక్ డిజిటల్ వ్యవస్థను ప్రవేశపెట్టిందని, ఇందులో రైతు గుర్తింపు సంఖ్య, బౌగోళిక సమాచారంతో కూడిన గ్రామ మ్యాపుల నమోదు, పంటల సాగు వివరాల రిజిస్టి వంటి అంశాలు ఉంటాయన్నారు. అగ్రిస్టాక్‌లో రైతుల వివరాలను నమోదు చేసేస మయంలో ఎలాంటి తప్పులు దొర్లకుండా పూర్తి వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి పకడ్బందిగా డేటా నమోదుచేయాలని సూచించారు. జిల్లాలో ఇప్పటి వరకు పంట నమోదు 94 శాతం, రైతు ఐడిల నమోదులో 78 శాతం లక్ష్యాన్ని సాధించినట్లు కలెక్టర్ వివరించారు. జిల్లాలోని గ్రామాల మ్యాపులను జియో రిఫిరెన్స్ చేయడం పూర్తయిందని, వ్యవసాయ ప్లాట్లకు సంబంధించి డిజిటల్ క్రాఫ్ సర్వేను కూడా పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. వ్యవసాయ శాఖతో పాటు మార్కెటింగ్, పౌరసరఫరాల శాఖ, ఎరువుల నిర్వాహణ, విత్తన పంపిణీ, పంటల భీమా, బ్యాకింగ్, వ్యవసాయ రుణాలు, పిఎం కిసాన్, వ్యవసాయ యాంత్రీకరణ తదితర రంగాల్లో అగ్రిస్టాక్ ద్వారా సేవలను అందించేందుకు అవకాశం ఉందన్నారు. రైతుల వివరాల ఆధారంగా ఎరువు లబుకింగ్, విక్రయాలు, విత్తనాల పంపిణీ, ధాన్యం, పత్తి మొక్కజొన్న కొనుగోళ్లు పంటల భీమా, వ్యవసాయ రుణాలు వంటి సేవలను మరింత పారదర్శకంగా నిర్వహించేందుకు ఈ వ్యవస్థ ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. వ్యవసాయ అనుబంధ శాఖలకు సంబంధించిన వివరాలతో పాటు రైతుల సమాచారాన్ని సేకరించి నమోదు చేసే సమయం లో అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అగ్రిస్టాక్ అమలుకు సంబంధించిన అన్ని ప్రక్రియలను నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సిఈఓ బలరామారావు, వ్యవసాయ శాఖ ఎడి అంబికాసోని, సిపిఓ చినకోట్యానాయక్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి నర్సయ్య, డిసిఎస్ఓ సురేష్‌రెడ్డి, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి మురళీధర్‌రావు పాల్గొన్నారు.



ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : 107 సంవత్సరాలుగా కార్మికులకు అండగా ఎఐటియుసి జెండా ఉందని ఎఐటియుసి మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట భిక్షపతి అన్నారు. శనివారం ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఎఐటియుసి) 107వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు హనుమకొండ పట్టణంలోని హనుమాన్ నగర్ జంక్షన్ లోని డబ్బాలు వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎఐటియుసి మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట భిక్షపతి హాజరై ఎఐటియుసి అరుణ పతాకాన్ని ఎగర వేశారు. అనంతరం తోట భిక్షపతి మాట్లాడుతూ ఈ దేశంలో స్వాతంత్రానికి పూర్వం 1920 అక్టోబర్ 31న ఆవిర్భవించి నాటి నుండి నేటి వరకు కార్మికుల పక్షాన పోరాటం చేసిన ఏకైక, మొట్టమొదటి కార్మిక సంఘం ఎఐటియుసి అని కొనియాడారు. కార్మిక వర్గం పోరాటాలతో సాధించుకున్న చట్టాలు మోదీ అవలంబించే కార్పొరేట్ల అనుకూల విధానాల వలన కార్మిక రంగం ప్రమాదంలో పడిందని, ఈ నేపథ్యంలో కార్మికులు సంఘటిత ఉద్యమాలతో హక్కుల రక్షణ కోసం కదలాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ ఎ స్టాలిన్, జిల్లా సహాయ కార్యదర్శి గుంటి రాజేందర్, నాయకులు పూజారి అమృతయ్య, పొనుగోటి రాముగోపాల్ చారి, కోడేపాక బాబు, కేతపాక ప్రసాద్, పూజారి నరేందర్, మామునూరి దామోదర్, తిప్పనపల్లి మోహన్, లక్కం రాజు, జెట్టి కృష్ణ, రాయబారపు శ్రీనివాస్, రెసోజు రాజు, పెనుకుల మధు, నాటెంకి కుమారస్వామి, వీణవంక రాజు, బానోత్ హుస్సేన్, బానోత్ సుమలత, వెన్నెల, కృష్ణ వేణి తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల హక్కుల పరిరక్షణకు

ఐక్య పోరాటాలే మార్గం



ఎఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి మోట పలుకుల రమేష్

ప్రజాపక్షం/భూపాలపల్లి: కార్మికుల హక్కుల సాధనకు ఐక్య పోరాటాలే ప్రధాన బలమని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి మోట పలుకుల రమేష్ అన్నారు. ఎఐటియుసి 107వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని కెటికె5వ గనిలో ఫిట్ సెక్రటరీ వి.రాజేందర్ అధ్యక్షతన నిర్వహించిన వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ, సింగరేణి కార్మికులకు న్యాయమైన వేతనాలు, బోనస్, మెరుగైన వైద్య సదుపాయాలు, రక్షణ పరికరాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు కార్మికులకు సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. సింగరేణికి రావాల్సిన సుమారు రూ.59 వేల కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలని, సంస్థ వాస్తవ లాభాల్లో కార్మికులకు న్యాయమైన వాటా కల్పించాలని కోరారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి సంఘటితంగా పోరాడాలని, యూనియన్ల మధ్య భేదాభిప్రాయాలు ఉన్నా కార్మికుల ప్రయోజనాల విషయంలో ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. అనంతరం కార్మికులతో కలిసి ఎఐటియుసి జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ బ్రాంచ్ కార్యదర్శి ఆసిఫ్ పాషా, ఆర్గనైజింగ్ కార్యదర్శులు జి.తిరుపతి, మల్లికార్జున్, డి.తిరుపతి, నల్ల సత్తి, జొన్న రాజు పాల్గొన్నారు.

ఏకత్వానికి ప్రతిరూపమే

జాతీయ ఐక్యతా దినోత్సవం

హనుమకొండ కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

పటేల్ చిత్రపటానికి పూలమాల వేసిన కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, అదనపు కలెక్టర్ రవి

జాతీయ ఐక్యతా దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ



ప్రజాపక్షం/హనుమకొండ : దేశ ప్రజలందరి ఏకత్వానికి ప్రతిరూపమే జాతీయ ఐక్యతా దినోత్సవం అని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో దేశ తొలి ఉప ప్రధానమంత్రి, భారత దేశ ఉక్కు మనిషి, స్వాతంత్ర్య సమరయోధుడు సర్దార్ వల్లబ్ భాయ్ పటేల్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్దార్ వల్లబ్ భాయ్ పటేల్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, అదనపు కలెక్టర్ ఎన్. రవి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... దేశ సమైక్యత, సమగ్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు.జాతీయ ఐక్యతా స్ఫూర్తిని పెంపొందిస్తూ దేశ సమగ్రతను పరిరక్షించేందుకు నిరంతరం కృషి చేయాలన్నారు. అనంతరం జాతీయ ఐక్యతా దినోత్సవం (రాష్ట్రీయ ఏక్తా దివస్) సందర్భంగా దేశ సమైక్యత, సమగ్రత, భద్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస్, ట్రైనీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రోహిత్ నేత, హనుమకొండ ఆర్‌డిఒవెంకటేష్, కలెక్టరేట్ పరిపాలనాధికారి గౌరీ శంకర్, తహసీల్దార్లు, ఇతర అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణ పనులు వేగవంతం



ప్రజాపక్షం/ఖిలా వరంగల్: వరంగల్ నగరంలో రోడ్డు విస్తరణ పనులను వేగవంతం చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ టి వెంకన్న అధికారులను ఆదేశించారు. ఈ మేరకు శనివారం కమిషనర్ టి వెంకన్న, సిటీ ప్లానర్ రవీందర్ రెడ్డితో కలిసి వెంకట్రామ జంక్షన్ నుండి చింతల్ ఫ్లైఓవర్ జంక్షన్ వరకు రోడ్డు విస్తరణకు సంబంధించిన ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రోడ్డు విస్తరణకు అడ్డంకిగా ఉన్న తాత్కాలిక ఆక్రమణలను తొలగించాలని అధికారులకు సూచించారు. రహదారి విస్తరణ పనుల నిర్వహణలో ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, పనులను వేగవంతం చేసి నిర్దిష్ట లక్ష్యాలను చేరుకోవాలని కమిషనర్ ఆదేశించారు. ఈ పర్యటనలో సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, ఏసిపి ఖలీలుద్దీన్, ఇఇసంజయ్ కుమార్, డిఈ సురేష్ బాబు, టిపిఓ అభినాష్, తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రులు ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలి

ప్రజాపక్షం/పాలకుర్తి: పట్టభద్రులు ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలని బిఆర్ఎస్ జిల్లా నాయకుడు జరుపుల బాలు నాయక్ గ్రామ సర్పంచ్ తిరుపతి నాయక్ పిలుపుని చ్చారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశానుసారం శనివారం మండలం పెద్దతండ (బి) గ్రామపంచాయతీ పరిధిలో పట్టభద్రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రతి గ్రాడ్యుయేట్ ఓటు ఎంతో విలువైనదని అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రజా సమస్యలపై పోరాడే బీఆర్ఎస్ పార్టీకి పట్టభద్రులు మద్దతుగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు జోగు గోపి, మాజీ ఎంపీటీసీ చత్రు నాయక్, వెంకట్ నాయక్, జలగం నాగరాజు, సోమ్లా రఘు, తారీ ఉన్నారు.

ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓటర్ నమోదు కార్యక్రమం

ప్రజాపక్షం/లింగాలఘణపురం: మండలంలోని నవాబుపేట గ్రామంలో శనివారం స్థేష్ణస్నూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వరంగల్ ఎంపీ కడియం కావ్య ఆదేశాల మేరకు ఎమ్మెల్సీ పట్టభద్రు ల ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి లు బొల్లంపల్లి నాగేందర్ భీమరాజు లు మాట్లాడుతూ, డిగ్రీ చదువుకొని పట్టా పొందిన అర్హులైన ప్రతి ఒక్కరు ఎమ్మెల్సీ ఓటర్లు గా తమ పేర్లను నమోదు చేసుకోవాలని, పట్టభద్రులు అందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు పిల్లి అనిల్, మాజీ ఎంపీటీసీ తీగల సిగ్గలు గౌడ్, మండల కార్యదర్శి సిహెచ్ సమ్మయ్య, బి.రమేష్, ఎం.సత్యనారాయణ, బి.కృష్ణ, యు.శీను, ఎండి.జలీల్, ఏ.సంపత్, డి.బాలకృష్ణ, ఎల్.కనకరాజు, టి.వెంకటేష్, చి.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

వట్టికోట ఆళ్వారుస్వామి మంచి సాహితీవేత్త

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్



ప్రజాపక్షం/హనుమకొండ : వట్టికోట ఆళ్వారుస్వామి మంచి సాహితీవేత్త అని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి. అజీజ్ ఖాన్ కొనియాడారు. హనుమకొండ జిల్లా గ్రంథాలయ సంస్థలో వట్టికోట ఆళ్వారు స్వామి జీవితముసాహిత్యముపై నిర్వహించిన సభకు ఉమ్మడి వరంగల్ జి ల్లా అధ్యక్షుడు బూర భిక్షపతి అధ్యక్షత వహించారు. ఈ భ లో ముఖ్య అతిథి గా విచ్చేసిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్ మాట్లాడుతూ వట్టికోట ఆళ్వారు స్వామి మంచి సాహితీవేత్త అని కొనియాడారు. తెలంగాణ సామాజిక చిత్రాన్ని చిత్రించినతొలి నవల రచయితగా నిలిచారన్నారు. ప్రధాన వక్తగా విచ్చేసిన ప్రముఖ రచయిత మీసా రాజమల్లయ్య మాట్లాడుతూ స్వయం కృషితో చదువుకుని తెలుగు,ఉర్దూ,ఇంగ్లీష్ భాషలపై పట్టును సాధించాడని, గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్నాడని, జైలు జీవితాన్ని అనుభవించాడని, దేశోద్ధారక గ్రంథమాల స్థాపించి 35 పుస్తకాలు ప్రచురించాడని అన్నారు. బూర భిక్షపతి మాట్లాడుతూ కడు పేదరిక కుటుంబమునుండి వచ్చి గొప్ప తెలంగాణ మహాకవిగా ఎదిగిరాని అన్నారు. గౌరవ అతిథిగా విచ్చేసిన డాక్టర్ టి. రంగస్వామి మాట్లాడుతూ నేడు విద్యార్థులు వట్టికోట రచనలను చదువాలని, సామాజిక జ్ఞానాన్ని పెంచుకోవాలని అన్నారు. అరసం అధ్యక్షుడు పల్లేరు వీరాస్వామి ఆయన జీవితం ఎందరికో స్ఫూర్తిదాయకమని అన్నారు. అరసం ప్రధాన కార్యదర్శి డాక్టర్ మార్క శంకర్ నారాయణ వట్టికోటపై డాక్టర్ మార్క శంకర్ నారాయణ రాసిన వీడియో పాటను అజీజ్ ఖాన్ ఆవిష్కరించారు. కవిసమ్మేళనంలో డాక్టర్ బండారు సుజాత, డాక్టర్ పాక వెంకటేశ్వర్లు, గుల్ల వెంకటయ్య, జి. రమేష్, మదార్, డి. ప్రవీణ్ కుమార్, ఉదయశ్రీ, ఎర్ర ప్రసూన, రామ బ్రహ్మాచారి, సుదర్శన్, లక్ష్మి కాంతారావు, లక్ష్మీ కాంత్, మండ వీరాస్వామి, ప్రభాకర్, కార్తీక్ తదితరులు కవితా గానం చేసారు.

ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి



ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకుని, తమ అమూల్యమైన ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని *మాజీ ఎంపీ బి. వినోద్ కుమార్, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ విజ్ఞప్తి చేశారు.హనుమకొండనయీంనగర్‌లోని రాప్టర్ కోచింగ్ అకాడమీని వారు సందర్శించి, అక్కడ విద్యనభ్యసిస్తున్న గ్రాడ్యుయేట్ విద్యార్థులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రాధాన్యతను వివరించి, ప్రజాస్వామ్య వ్యవస్థలో పట్టభద్రుల భాగస్వామ్యం ఎంతో కీలకమని పేర్కొన్నారు.ప్రజాస్వామ్యంలో ఓటు కేవలం హక్కు మాత్రమే కాకుండా, సమాజ భవిష్యత్తును ప్రభావితం చేసే బాధ్యత కూడా అని వారు తెలిపారు. అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకోవడంతో పాటు, ఎన్నికల సమయంలో చైతన్యవంతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.పట్టభద్రులందరూ ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములై, తమ ఓటు హక్కు ద్వారా తమ గొంతును వినిపించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ కూడా చైర్మన్ యాదవ్ రెడ్డి, రిటైర్డ్ ప్రొఫెసర్ దినేష్, మాజీ కార్పొరేటర్స్ గణేష్, యాదగిరి, సీనియర్ నాయకులు గోవింద్ నాయక్, రమేష్ బాబు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

స్వేరో సమ్మేళనానికి సన్నద్ధం



ప్రజాపక్షం/నెక్కొండ: సామాజిక చైతన్యం, విద్య, సమానత్వ లక్ష్యాలతో నిర్వహించనున్న స్వేరో ఆత్మీయ సమ్మేళనానికి నెక్కొండలో ప్రచార జోరు మొదలైంది. నవంబర్ 22న హన్మకొండలోని కాళోజీ కళాక్షేత్రంలో జరగనున్న సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కోరుతూ నెక్కొండ అంబేద్కర్ సెంటర్‌లో పోస్టర్ ఆవిష్కరించారు. సమ్మేళనం కన్వీనర్ మంద శ్యామ్ ఆదేశాల మేరకు స్వేరో మండల అధ్యక్షుడు బొల్లెపెల్లి శ్రవణ్ కుమార్, కన్వీనర్ మంద శ్యామ్ ఆదేశాల మేరకు స్వేరో మండల అధ్యక్షుడు బొల్లెపెల్లి శ్రవణ్ కుమార్ అధ్యక్షతన, డివిజన్ స్టీరింగ్ కమిటీ ఇన్‌చార్జి, టిఎంఆర్‌పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఈదునూరి యాకయ్య ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ స్వేరో భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళడంతో పాటు ఐక్యత, విద్య, సామాజిక మార్పు కోసం సమ్మేళనం వేదిక కావాలని ఆకాంక్షించారు. నెక్కొండ మండలం నుండి పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి గటిక అజయ్‌కుమార్, ప్రముఖ న్యాయవాది కొమ్ము రమేష్ యాదవ్, మోకు దెబ్బ జిల్లా అధ్యక్షుడు కారింగుల సురేష్‌గౌడ్, బాదావత్ రవి, అజ్మీరా సుమన్, కావటి కుమార్ యాదవ్, ఈదునూరి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల రక్షణకు కృషి చేసింది ఎఐటియుసి మాత్రమే

సివిల్ సప్లయి హమాలీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు గుంపెల్లి మునీశ్వర్



ప్రజాపక్షం/ నర్సంపేట : దేశ స్వాతంత్ర్య ఉద్యమం తో పాటు కార్మికుల రక్షణకు కృషి చేసింది ఎఐటియుసి మాత్ర మేనని సివిల్ సప్లై హమాలీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు గుంపెల్లి మునీశ్వర్ అన్నారు. నర్సంపేట పట్టణంలోని సివిల్ సప్లయి గోదాం ఆవరణలో సివిల్ సప్లయి కార్మికులతో ఎర్ర జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక చట్టాలైన లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా నికరంగా నిలబడిందన్నారు. సివిల్ సప్లై హమాలీలే కాకుండా ఇతర అన్ని రంగాలలోని కార్మికులందరూ తమ హక్కుల కోసం విడివిడిగా సంఘాలు పెట్టుకున్నప్పటికీ ఒకే గొడుగు కిందకి రావాలన్నారు. కార్మికుల ఐక్యతే కార్మికుల బలమన్నారు. కార్మికుల బలం ద్వారానే కార్మికుల హక్కులు సాధింపబడతాయన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కపెల్లి రమేష్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో కార్మికుల హక్కుల కోసం వ్యవసాయ కార్మికుల హక్కుల కోసం ఉమ్మడిగా పోరాడవలసిన అవసరం ఉందన్నారు. నాయకులు బక్కెర కిషోర్, ఎల్లబోయిన రవి, మహేందర్, మల్లయ్య, సాంబయ్య, యాకస్వామి పాల్గొన్నారు.

ఉపాధిహామీ కార్మికులకు 200 రోజుల పనికల్పించాలి



ప్రజాపక్షం/వేలేరు : ఉపాధిహామీ కార్మికులకు ఏడాదికి 200 రోజుల పనికల్పించి,రోజుకు రూ.800కూలీ చెల్లించాలని సిపిఐ జిల్లా సహాయకార్యదర్శి మద్దెల ఎల్లేష్,ఎఐటియుసి జిల్లా ఉపప్రధానకార్యదర్శి నేదునూరి రాజమౌళి కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. శనివారం ధర్మసాగర్ మండలకేంద్రంలో సిపిఐ మండల కార్యదర్శి అధ్యక్షతన ఎఐటియుసి107 వ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. తొలుత మర్రిపెల్లి అంకూస్ ఎర్రజెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని విమర్శించారు. 99 శాతంగా ఉన్న కార్మిక వర్గం సంఘటితమై కేంద్రప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ,కార్మికుల హక్కుల పరిరక్షణకు సంఘటిత పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో కాజీపేట మండల సిపిఐ కార్యదర్శి మాలోతు శంకర్,మాజీ సిపిఐ కార్యదర్శి మునిగాల భిక్షపతి,బికెఎమ్‌యు నాయకులు బొట్టు భిక్షపతి,కొట్టె లింగయ్య,సారయ్య,భూక్యస్వరూప,సింగారపు కొమురయ్య,పాల్గొన్నారు.

కెయులో కె-హబ్ నిర్మాణ పనులు పరిశీలించిన కలెక్టర్

ప్రజాపక్షం/కెయుక్యాంపస్ : కాకతీయ విశ్వవిద్యాలయ ప్రాంగణంలో నిర్మాణంలో ఉన్న కేహబ్ పనులను శనివారం జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ పరిశీలించారు. మూడు అంతస్తుల్లో కొనసాగుతున్న నిర్మాణ పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో సమీక్షించి, పనుల పురోగతి, ప్రస్తుత జరుగుతున్న పనుల వివరాలను ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. కెహబ్‌ను వీలైనంత త్వరగా అందుబాటులోకి తీసుకువచ్చేలా నిర్మాణ పనులను వేగవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర విద్యా, సంక్షేమ మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ డివిజినల్ ఇంజనీర్, అసిస్టెంట్ ఇంజనీర్, ఇతర అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కె హబ్ నోడల్ అధికారి ఆచార్య ఆర్.మల్లికార్జున రెడ్డి, విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ విభాగం సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

పౌరహక్కుల దినోత్సవం

ప్రజాపక్షం/నడికూడ : నడికూడ మండలం వరికోల్ గ్రామంలో పౌరహక్కుల దినోత్సవాన్ని గ్రామ సర్పంచ్ దొగ్గెల కుమారస్వామి ఆధ్వర్యంలో అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నడికూడ మండల తహసీల్దార్ రాణి హాజరయ్యారు. శ్రీధర్,హైస్కూల్ హెచ్ఎం విజయలక్ష్మి ,ఐసిడిఎస్ సూపర్‌వైజర్,సిసిరేణుక,ఆర్ఐ,విఆర్ఒ,పోలీస్ హెడ్ కానిస్టేబుల్,ఎఇఒ తదితర అధికారులు పాల్గొని ప్రజలకు పలు అంశాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ దొగ్గెల కుమారస్వామి మాట్లాడుతూ కులం ,మతం,వర్గం అనే భేదాలు లేకుండా ప్రతి ఒక్కరూ సమాన హక్కులతో,ఆత్మగౌరవంతో జీవించే సమాజ నిర్మాణానికి కృషి చేయాలని రాజ్యాంగ విలువలను గౌరవిస్తూ సమానత్వం,సామాజిక న్యాయం సాధించడమే పౌరహక్కుల దినోత్సవం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మురాల భుజంగరావు,పాలకవర్గ సభ్యులు,పంచాయతీ కార్యదర్శి,గ్రామ పెద్దలు,కుల సంఘాల నాయకులు,పార్టీల నాయకులు,మహిళా సంఘాల సభ్యులు,అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

గంజాయి సేవిస్తున్న ఇద్దరు వ్యక్తుల అరెస్టు

ప్రజాపక్షం/కమలాపూర్: కమలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అంబాల గ్రామ శివారులో ఉన్న వాగు వద్ద గంజాయి సేవిస్తున్నారనే సమాచారంతో కమలాపూర్ పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో మండలంలోని అంబాల గ్రామానికి చెందిన కూకట్ల అజయ్, గూడూరు గ్రామానికి చెందిన పాక రాజు అనే ఇద్దరిని అదుపులోకి తీసుకోని కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు కమలాపూర్ సిఐ నవీన్ తెలిపారు. నిందితులు గంజాయిని ఎక్కడి నుంచి తీసుకువచ్చారు, దాని సరఫరా వెనుక మరెవరైనా ఉన్నారా అనే కోణాల్లో తదుపరి దర్యాప్తు కొనసాగుతోందన్నారు. తమ ప్రాంతాల్లో గంజాయి, ఇతర మాదకద్రవ్యాల అక్రమ విక్రయాలు, సరఫరా జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే పోలీస్‌లకు సమాచారం అందించాలని ప్రజలను కోరుతున్నారు. ఎస్ఐ మధు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కరువుపై శాస్త్రీయంగా అంచనా వేయని ప్రభుత్వం

కరువు సహాయక చర్యలు చేపట్టాలని నవంబర్ 4న కలెక్టరేట్ వద్ద ధర్నా



ప్రజాపక్షం/వరంగల్: ప్రభుత్వం కరువుపై శాస్త్రీయంగా అంచనా వేయకుండా అశాస్త్రీయంగా కరువు మండలాలను ప్రకటించి పెరుగుతున్న కరవు తీవ్రతతో అల్లాడుతున్న జిల్లా ప్రజలకు తీరని అన్యాయం చేస్తున్నారని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. ఈరోజు ఎంసిపిఐ(యు) జిల్లా కమిటి ఆధ్వర్యంలో వరంగల్ అండర్ బ్రిడ్జి ప్రాంతంలోని ఓంకార్ భవన్ లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో 365 కరువు మండలాలను ప్రకటించి 111 మాత్రమే అత్యంత కరువు మండలాలుగా ప్రకటించడం దారుణమన్నారు. వరంగల్ జిల్లాలో 13 మండలాల్లో కరువు తీవ్రత పెరుగుతున్నట్లు అధికారుల గణాంకాలే తెలియజేస్తున్నప్పటికీ కేవలం ఎనిమిది మండలాలను మాత్రమే స్వల్ప తీవ్రత కరువు మండలాలుగా ప్రకటించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. జిల్లాలో సుమారు మూడు లక్షల ఎకరాల్లో రైతులు పంటలు వేసినప్పటికి పంటలు ఎండిపోయి దిగుబడి తగ్గి పెట్టుబడి సైతం రాని స్థితి నెలకొన్నదని, మరోవైపు వ్యవసాయ కూలీలకు కార్మికులకు పని లేక ఇబ్బందులు పడుతున్న స్థితిలో నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో వరంగల్ జిల్లాను అత్యంత కరువు ప్రాంతంగా ప్రకటించి తక్షణమే కరువు సహాయక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ నవంబర్ 4న కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు గోనె కుమారస్వామి, కన్నం వెంకన్న, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాలోతు సాగర్, నర్ర ప్రతాప్, కుసుంబా బాబురావు, భాష పాక రమేష్ పాల్గొన్నారు.

కొడకండ్లలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మించాలి

ప్రజాపక్షం/కొడకండ్ల: మండల కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మించాలని కోరుతూ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకు వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సి రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. దీనిపై సానుకూలంగా స్పందించిన కలక్టర్ అనుకూలమైన ప్రభుత్వ భూమిని సర్వే చేసి నివేధిక అందించాలని స్థానిక తహశిల్దార్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి భిక్షపతి, సర్పంచ్ మమత సతీష్ గౌడ్, నాయకులు వెంగళరావు, మధుసూధన్, సర్పంచ్ యాకూబ్ నాయక్, ఎఎంసిడైరక్టర్ నాగరాజు గౌడ్, నాయకులు వెంకన్న, ఉప సర్పచ్ రంగయ్య, పాల్గొన్నారు.

పట్టభద్రులారా మీ ఓటు హక్కును వినియోగించుకోండి

ప్రజాపక్షం/కొడకండ్ల: వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఓటరు నమోదుకు 2026 నవంబర్ 06 చివరి తేదీ అని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కావున అర్హులైన పట్టభద్రులందరు నిర్ణీత గడువులోగా ఫారం 18 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. గతంలో పట్టభద్రుల ఓటరుగా నమోదైన వారు సైతం ఈ సారిగా కొత్తగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని, ఎవరు ఈ అవకాశాన్ని కోల్పోవద్దని విజ్ఞప్తి చేశారు. పట్టభద్రుల ఓటు కేవలం ఒక ఎన్నికకే పరిమితం కాదని, విద్యావంతుల అభిప్రాయాలకు, యువత భవిష్యత్తుకు నిరుద్యోగుల ఆశలకు, సమాజ అభివృద్ధికి ప్రతిబింబమని ఆమె పేర్కొన్నారు.

తారు, సిసి రోడ్డు పనులు ప్రారంభం

ప్రజాపక్షం/దేవరుప్పుల: మండల కేంద్రంలోని కొత్తవాడ నుంచి గుడి చెరువు వరకు తారు రోడ్డు, అక్కడి నుంచి బోడబండ తండా వరకు సిసి రోడ్డు నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్ పునఃప్రారంభించారు. గతంలో నిలిచిపోయిన పనులకు కొబ్బరి కాయ కొట్టి పూజలు నిర్వహించి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు పనులను నాణ్యతా ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు, కాంట్రాక్టర్‌కు సూచించారు. గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నర్సయ్య, శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు, యువజన నాయకులు పాల్గొన్నారు.

శ్రమజీవుల హక్కుల కోసం ఎఐటియుసి నిరంతర పోరాటం



ప్రజాపక్షం/జనగామ టౌన్: ఎఐటియుసి 107వ ఆవిర్భావ వార్షికోత్సవాన్ని శనివారం జనగామ పట్టణంలోని గబ్బెట గోపాల్‌రెడ్డి భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గౌరవ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే సిహెచ్ రాజారెడ్డి మాట్లాడుతూ భారతదేశం లో కార్మికులు ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా విభజించడం ద్వారా కార్మికుల హక్కులకు భంగం కలిగిస్తోందని విమర్శించారు. కార్మికుల జీవనోపాధికి ఇబ్బందులు కలిగించే విధానాలను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికులకు ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీల ద్వారా అందాల్సిన భీమా క్లెయిమ్‌ల విషయంలో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్‌లను వెంటనే పరిష్కరించేలా లేబర్ బోర్డు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో అసంఘటిత రంగంలో పనిచేస్తున్న హమాలీ కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డును ఏ ర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికుల హక్కులు, సంక్షేమం, సామాజిక భద్రత కోసం ఎఐటియుసి నిరంతరం పోరాటాలు కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఎఐటియుసి 107వ వార్షికోత్సవం సందర్భంగా మోటి శ్రీశైలం జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాస్, హమాలీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు చామకూర యాకూబ్, తిప్పరబోయిన శ్రీకాంత్, బండారు భిక్షపతి, చెవ్వ మల్లేష్, జూకంటి మహేష్, బీరం భాస్కర్, జెల్లి వెంకటేష్, కేమిడి ఉప్పలయ్య, మరాఠీ భద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎఐటియుసి 106వ ఆవిర్భావ వేడుకలు

భూపాలపల్లి ఏరియాలో అన్ని మైన్స్‌పై జెండాలు ఆవిష్కరించిన ఎఐటియుసి నాయకులు

ప్రజాపక్షం/భూపాలపల్లి : ఎఐటియుసిఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రం లోని ఎఐయుసికొమరయ్య భవన్లో ఎఐటియుసిజిల్లా ప్రధాన కార్యదర్శి క్యాతరాజు సతీష్, జిల్లా అధ్యక్షుడు మోటపలుకుల రమేష్ ఆధ్వర్యంలో 106వ వేడుకలను జెండా ఎగరవేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. భూపాలపల్లి ఏరియాలోని అన్ని బొగ్గు గనులపై ఎఐటియుసి 106వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కెటికె 1 ఇంక్లైన్‌లో ఎఐటియుసి అసిస్టెంట్ బ్రాంచ్ కార్యదర్శి జి శ్రీనివాస్, ఫిట్ సెక్రటరీ సదయ్య ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. కెటికె ఓసి 2లో ఫిట్ సెక్రటరీ కరిముల్లా ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు.కెటికె 5లో ఇంక్లైన్‌లోముఖ్యఅతిథిగా బ్రాంచ్ కార్యదర్శి రమేష్ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ ఆసిఫ్ పాషా, ఫిట్ కార్యదర్శి వి రాజేందర్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. కేటీకే 6 లో ఫిట్ కార్యదర్శి పి.శ్రీనివాస్ జెండా ఆవిష్కరించి వేడుకలు నిర్వహించారు. క్వాలిటీ విభాగం నుండి ధార పోషయ్య ఆధ్వర్యంలో ఘనంగా ఎఐటియుసి ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. అదే విధంగా వర్క్ షాప్ లో ఏరియా హాస్పిటల్ లోఎఐటియుసి బ్రాంచ్ కమిటీ నాయకులు తాళ్ల పోశం, ఫిట్ కార్యదర్శిలు ఎన్ రమేష్, డి శ్రీనివాస్, ఎస్‌అండ్ పిసి లో సాంబయ్య, ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి అసిస్టెంట్ బ్రాంచ్ కార్యదర్శి, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జి.సుధాకర్ రెడ్డి, సిపిఐ నాయకులు కుడుదుల వెంకటేష్, వేముల శ్రీకాంత్, నేరెళ్ల జోసెఫ్, పొన్నగంటి లావణ్య, భీమనాథుని సత్యనారాయణ, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఈనెల2న ఛలో కలెక్టరేట్



ప్రజాపక్షం/తొర్రూరు : తెలంగాణ రాష్ట్ర అంగన్‌వాడీ హెల్పర్స్ అసోసియేషన్ ఎఐటియుసి ఆధ్వర్యంలో ఈనెల2న నిర్వహిస్తున్న ఛలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, ఎఐటియుసినాయకులు చిర్ర లక్ష్మి నర్సమ్మ, గడ్డమీద ఎల్లమ్మ, తండా శ్రీనాథులు అన్నారు. శనివారం తొర్రూరు ప్రాజెక్టు సెక్టార్ సూపర్‌వైజర్‌కు ఎఐటియుసి ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడీ సంస్థ ఏర్పడిన నాటి నుండి చాలీచాలని వేతనాలతో విధులు నిర్వహిస్తూ అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వాలు మారుతున్నాయే తప్ప అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల బాధలు తీరడం లేదన్నారు. కనీస వేతన చట్టం అమలు చేసి నెలకు రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి పిఎఫ్, ఇఎస్ఐ సౌకర్యాన్ని కల్పించి రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ ఇవ్వడంలో జాప్యం చేస్తున్నారని అన్నారు. అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, రిటైర్డ్ అయితే రూ.పదివేల పెన్షన్ ఇవ్వాలన్నారు. ఈ సమస్యల పరిష్కారానికై నవంబర్ 2న జరిగే ఛలో కలెక్టరేట్ కార్యక్రమంలో అంగన్‌వాడీలందరూ అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సుశీల, జ్యోతి, ఎల్లమ్మ, మంజుల, సుమలత, ఝాన్సీ, సుశీల, నీల, కవిత, శ్రీలత, రాజమ్మ, శివలింగేశ్వరమ్మ, బుజ్జి, సారమ్మ, హైమావతి, పద్మ, హలీమా, అనిత, విజయ తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ ఇన్స్‌పెక్టర్‌కు ఘనంగా పదవీ విరమణ

ప్రజాపక్షం/తరిగొప్పుల: మండలంలో రెవెన్యూ ఇన్స్‌పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న ఆంధ్రయ్య పదవీ విరమణ పొందారు. మండలంలోని శ్రీ రాజరాజేశ్వర ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తహసీల్దార్ మొసిన్ ముస్తఫా హాజరై ఆంధ్రయ్యను శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్‌లు, రవి నాయక్, దండం శ్రీను, దామెర ప్రభుదాస్, సంపత్, రాజు, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

'సర్'పై ప్రజలకు అవగాహన కల్పించడమే లక్ష్యం: ఆవుల శ్రీనివాస్

ప్రజాపక్షం/తరిగొప్పుల: సర్‌పై ప్రజలకు అవగాహన కల్పించడమే లక్ష్యమని బిజెపి మండల అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్ అన్నారు. శనివారం బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలోని ప్రముఖులను, ఓటర్లను కలిసి సర్ ప్రక్రియపై చర్చించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ సర్ ప్రక్రియపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ, కాంగ్రెస్‌తోపాటు ఇండియా కూటమి నాయకులు చేస్తున్న ఆరోపణల నేపథ్యంలో ఈ ప్రక్రియకు సంబంధించిన వాస్తవాలను ప్రజలకు వివరించి, అపోహలను తొలగించాల్సిన అవసరం ఉందన్నారు. నాయకులు వెంకటేష్ గౌడ్, రాం నరసింహారెడ్డి, రాంబ్రహ్మాచారి, రాజు, కవాటి రాజు,పాల్గొన్నారు.

15 నుంచి 18వరకు నల్గొండలో ఎఐకెఎస్ 36వ జాతీయ మహాసభలు

ప్రజాపక్షం/జనగామ టౌన్: నల్గొండలో జరిగే ఎఐకెఎస్ 36వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఎఐకెఎస్, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శులు భూక్య చందు నాయక్, దాసగాని సుమ పిలుపునిచ్చారు. జిల్లా ఎఐకెఎస్, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీల సంయుక్త సమావేశం ప్రజా సంఘాల కార్యాలయంలో జరిగింది. సమావేశం ఎఐకెఎస్ జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పొదల లవకుమార్ అధ్యక్షతన జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ నవంబర్ 15 నుంచి 18వ తేదీలలో నల్గొండలో జరుగనున్న ఎఐకెఎస్36వ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యవసాయ విధానాలపై సమగ్రంగా చర్చించి, రైతుల సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్ కార్యచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోకు కనకారెడ్డి, రాజు, సరేందర్, సాత్విక్, రమేష్, నిఖిల్, యశ్వంత్, పాల్గొన్నారు.

పశువుల దొంగల ముఠా అరెస్ట్

ప్రజాపక్షం/బచ్చన్నపేట: రైతుల పశువులను దొంగలిస్తూ ఆర్థిక నష్టం కలిగిస్తున్న ముఠాకు బచ్చన్నపేట పోలీసులు చెక్ పెట్టారు. పశువుల దొంగతనాలకు పాల్పడుతున్న హైధరాబాద్ పాతబస్తీకి చెందిన మహ్మద్ సాదిక్ ఖురేషి, మహ్మద్ అబ్దుల్లా, మహ్మద్ షేక్ రెహాన్, వాజిద్ ఖురేషీలను అరెస్ట చేసి న్యాయస్థానం ద్వారా రిమాండ్‌కు తరలించారు. కొన్ని గ్రామంలో పశువుల దొంగతనానికి పాల్పడి గ్రామస్థులను భయభ్రాంతులకు గురిచేసిన నిందితులు మరోసారి దొంగతనానికి వచ్చిన సమయంలో పోలీస్‌లకు పట్టుబడ్డారు. వారి నుంచి బొలెరో వాహనం, రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై గతంలోను పలు పోలీస్ స్టేషన్లలో కేసులున్నట్లు పోలీసులు తెలిపారు. కేసు చేధించిన సిఐ దేవేందర్, ఎస్ఐ శ్రీకాంత్‌లను ఎసిపి భీమ్ శర్మ, వెస్ట్‌జోన్ డిసిపి రాజమహేంద్ర నాయక్ అభినందించారు. రైతులు పశువుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

ప్రజాస్వామ్య పరిరక్షణలో పట్టభద్రుల ఓటు కీలకం: ఎమ్మెల్యే

ప్రజాపక్షం/దేవరుప్పుల: వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఓటరు నమోదుకు నవంబర్ 6 చివరి తేదీ అని, కావున అర్హులైన పట్టభద్రులందరు ఫారం 18 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి సూచించారు. శనివారం వారు మాట్లాడుతూ గతంలో ఓటరుగా నమోదైన వారు సైతం ఈ సారికొత్తగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ప్రతి పట్టభద్రుడు ఓటు మక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగస్వామి కవాలని కోరారు.

జిల్లా స్థాయి క్రీడా పోటీలలో ఉన్నత పాఠశాల విద్యార్థుల సత్తా



ప్రజాపక్షం/కాళేశ్వరం; మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం జిల్లా పరిశత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయి క్రీడా పోటీలలో అద్భుత ప్రతిభ కనబరిచి విజయాలు సాధించారు.కబడ్డీ విభాగంలో ఇద్దరు విద్యార్థులు ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.అదే విధంగా వాలీబాల్ పోటీలలో అండర్14 బాలురు, బాలికలు ద్వితీయ స్థానాలను కైవసం చేసుకోగా ఖోఖో పోటీలలో అండర్17 బాలురు ద్వితీయ స్థానంలో విజయం సాధించారు .విద్యార్థులు సాధించిన ఈ విజయాల పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేందర్ హర్షం వ్యక్తం చేసారు.ఈ సందర్భంగా విజేత విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు ,గ్రామస్తులు అభినందించారు.

పాఠశాల పరిసరాల పరిశుభ్రతకు సర్పంచ్ చొరవ

ప్రజాపక్షం/గూడూరు; గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల పరిసరాల పరిశుభ్రంగా ఉంచాలనే ఉద్దేశంతో బొద్దుగోండ గ్రామ పంచాయతీ పరిధిలోని చిల్లగండి తండాలో గ్రామ సర్పంచ్ బండ కృష్ణి ఆధ్వర్యంలో శనివారం పారిశుద్ధ్య పనులు చేపట్టారు. పాఠశాల ఆవరణలో పెరిగిన పిచ్చి మొక్కలను జెసిబిసహాయంతో తొలగించి పరిసరాలను శుభ్రం చేయించారు. పాఠశాల వాతావరణాన్ని పరిశుభ్రంగ మార్చి విద్యార్థులకు మెరుగైన పరిసరాలు కల్పించేందుకు ఈచర్యలు చేపట్టారు. గ్రామ వార్డు సభ్యులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు , అంగన్‌వాడీ టీచర్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంటనే ఆరోగ్యం

ప్రజాపక్షం/గోవిందరావుపేట:పరిసరాలు పరిశుభ్రంగా ఉంటనే మనమంతా ఆరోగ్యంగా ఉంటామని గాంధీనగర్ సర్పంచ్ బానోత్ నిర్మల అన్నారు గాంధీనగర్ గ్రామ పంచాయతీ పరిధిలో శ్రమదాన కార్యక్రమాన్ని నిర్వమించారు. గ్రామంలోని ప్రధాన రహదారులు మురికి కాలువలు పారిశుద్ధ్య పనులను సర్పంచ్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెత్తను రోడ్లపై వేయకుండా చెత్త బండికి అందించాలని సూచించారు. గ్రామాన్ని పరిశుభ్ర గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వల్లపు మహేష్ వార్డు సభ్యులు మాలోత్ శంకర్ కూరాకుల సురేష్ తేజావత్ హుని రామావత్ సంధ్యా భిక్షపతి బాలవికాస కో ఆర్డినేటర్ వినయ్ గాంధీనగర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భూక్య శ్రీను బోల్ల రాజాలు పెద్దబోయన వెంకన్న లిక్కి నరేష్ చొప్పరి రాజేందర్ నవీన్ మహిళలు యువకులు పంచాయతీ సిబ్బంది వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

మూగజీవాలపై క్రూరత్వం..!



ప్రజాపక్షం/వాజేడు: పశువుల పట్ల కనీసం కనికరం లేకుండా, వాటి కాళ్లు కట్టి, ఒకదానిపై మరొకటి పడేలా వాహనాల్లో కిక్కిరిసి తరలిస్తున్న అక్రమ రవాణా వ్యవహారాన్ని వాజేడు పోలీసులు అడ్డుకున్నారు. శనివారం తెల్లవారు జామున నిర్వహించిన తనిఖీల్లో రెండు బొలెరో వాహనాల్లో క్రూరంగా తరలిస్తున్న 15 ఎద్దులను గుర్తించి స్వాదీనం చేసుకున్నారు. ఈ ఘటనలో ఐదుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వాజేడు ఎస్ఐజక్కుల సతీష్ తెలిపిన వివరాల ప్రకారం వాజేడు పోలీస్‌స్టేషన్ పరిధిలోని మండపాక చెక్‌పోస్టు వద్ద తన సిబ్బందితో కలిసి తనిఖీలూ నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా వస్తున్న రెండు బొలెరో వాహనాలను పోలీస్‌లు ఆపేందుకు ప్రయత్నించగా ఆపకుండా వెళ్లిపోవడంతో వెంటాడిన పోలీస్‌లు వాహనాలను ఆపి అడ్డుకుని తనిఖీ చేయగా ఒక వాహనంలో ఏడు ఎద్దులు మరో వాహనంలో ఎనిమిది ఎద్దులు ఉన్నట్లు గుర్తించారు. మొత్తం పదిహేను ఎద్దులను వాహనా ల్లో కుక్కి కాళ్లు కట్టి కనీసం మేత కూడా లేకుండా క్రూ రం గా తరలిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. వారిని విచారించగా నిందితులు భద్రాద్రి జిల్లా ప్రాంతానికి చెందినభూక్య వెంకటేష్, తేజావత్ ప్రసాద్, ఆంగోత్ పవన్, ఆంగోత్ అ ఖిల్, జాటోత్ లక్ష్మణ్‌గా గుర్తించారు. చర్ల పరిసర ప్రాం తా ల్లో రైతుల నుంచి పశువులను కొనుగోలు చేసి, వాటిని న ర్సంపేటకు తీసుకెళ్లి విక్రయించాలనే ఉద్దేశ్యంతో ఎలాంటి సంరక్షణ చర్యలు లేకుండా తరలిస్తునట్లు వెల్లడైందని తెలిపారు. వాహనాలను స్వాదినం చేసుకుని నిందితులను అ దుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. 15 ఎద్దులను భూపాలపల్లి జిల్లారాం పూర్‌లోని గోశాలకు తరలించినట్లు తెలిపారు.

పడిగాపూర్ – ఎలుబాక మధ్య హైలెవల్ బ్రిడ్జి మంజూరు



ప్రజాపక్షం/ తాడ్వాయి: మండలం నార్లపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని పడిగాపూర్, ఎలుబాక గ్రామాల ప్రజల చిరకాల కల నెరవేరింది. ఈ రెండు గ్రామాల మధ్య రాకపోకల కోసం ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి రాష్ట్ర మంత్రి సీతక్క ప్రత్యేక చొరవతో ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. వర్షాకాలంలో వరదల కారణంగా రాకపోకలు నిలిచిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడేవారని, ఇప్పుడు బ్రిడ్జి మంజూరు కావడంతో గ్రామాల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఈ సందర్భంగా శనివారం స్థానిక సర్పంచ్ తోలెం కృష్ణా ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు మంత్రి సీతక్క చిత్రపటానికి ఘనంగా పాలాభిషేకం నిర్వహించి ధన్యవాదాలు తెలిపారు. సర్పంచ్ తోలెం కృష్ణ మాట్లాడుతూ ఈ బ్రిడి నిర్మాణం పూర్తయితే రెండు గ్రామాల ప్రజల రాకపోకలు సులభతరం కావడంతో పాటు విద్యార్థులు,రైతులు , అత్యవసర సేవల కోసం వెళ్లే ప్రజలకు ఎంత మేలు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాడ్వాయి మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఇప్ప నాగేశ్వరరావు, నార్లపూర్ సర్పంచ్ కట్కూరు భాస్కర్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బొమ్మగాని గణేష్, యూత్ అధ్యక్షుడు ఎనగంటి సంజయ్, పడిగాపూర్ ఎలుబాక గ్రామ కమిటీ అధ్యక్షుడు రాంబాయి, ఆత్మ కమిటీ డైరెక్టర్ చీర్ల దుర్గయ్య, పిఎసిఎస్ డైరెక్టర్ బుర్రి అరుణ పాల్గొన్నారు.

పోరాటాలే ఎఐటియుసి చరిత్రకు వారసత్వం



ప్రజాపక్షం/తొర్రూరు : కార్మికుల హక్కులకై ఎఐటియుసి ఆధ్వర్యంలో చేపడుతున్న పోరాటాలే ఎఐటియుసి చరిత్రకు వారసత్వమని ఎఐటియుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఓమ బిక్షపతి అన్నారు. శనివారం తొర్రూరు పట్టణ కేంద్రంలోని సిటీ హమాలీ వర్కర్స్, సివిల్ సప్లయి వద్ద ఎఐటియుసి అరుణ పతాకాన్ని ఎఐటియుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఓమ బిక్షపతి ఆవిష్కరించారు. అనంతరం సంయుక్తంగా ఓమ బిక్షపతి, సిపిఐ మండల కార్యదర్శి బందు మహేందర్ మాట్లాడుతూ ఎఐటియుసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకోవడం జరిగిందన్నారు. ఇప్పటికైనా నాలుగు లేబర్ కోడ్‌లను ఉపసంహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి మండల అధ్యక్ష, కార్యదర్శులు గణపురం లక్ష్మణ్, పేరబోయిన కిరణ్‌కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లు శ్రీను, మండల సహాయ కార్యదర్శి ముద్రబోయిన వెంకన్న, ఏఐటీయూసీ సీనియర్ నాయకులు సూరబోయిన వీరన్న, మంగళపల్లి మల్లయ్య, చంద్రయ్య, నలుగుగంటి వెంకన్న, వెలిశాల ప్రభాకర్, కత్తుల కుమారస్వామి, కాసాని దూడయ్య, పల్లె సైదులు, భిక్షపతి, కుమార్, వెంకన్న, కార్మిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సిద్ధి వేసిన రైతులకు న్యాయం చేయాలి

రైతు సంఘం జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి

ప్రజాపక్షం/గోవిందరావుపేట: మండలంలోని సిద్ధివేసిన పంట పొలాలను తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో పరిశీలించడం జరిగింది. ఈ సంవత్సరం ఎల్ నినోలో పరిస్థితిలో రైతులు స్వల్పకాలిక రకాలకు నాటు వేసుకొని బయటపడదామనుకున్న తరుణంలో తీసుకున్న విత్తనం నకిలీ విత్తనమని 140 రోజులకు రావాల్సిన వరంగల్ 44 సిద్ధిరకం నాటు వేసి వంద రోజులు దాటిన ఇంకా పొట్ట దశలో ఉన్నదని ఇది నకిలీ విత్తనాలని పేర్కొన్నారు మండలంలో గత 15 రోజులుగా ఈ విత్తనం నకిలీ విత్తనమని రైతులు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తున్నారు ఈ నెల 28వ తారీఖు శాస్త్రవేత్తలు వచ్చి పరిశీలించినారు సీడ్ యజమాని కూడా రైతులతో న్యాయం చేస్తామని హామీ ఇస్తున్నాడు కానీ ఇది దీర్ఘకాలిక పంట అని 160 రోజులకు కూడా కోతలకు వచ్చే అవకాశం లేదని పేర్కొన్నారు శాస్త్రవేత్తలు పరిశీలించి ఏమి ప్రకటించిన ఇది ముమ్మాటికి విత్తనాలేనని పరిశీలనలో వెల్లడయింది ఇది కాలయాపన చేసి రైతులకు నష్టం చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని పేర్కొన్నారు ఈ మండలంలో సిద్ధిరకం ఇప్పటికే మార్కెట్లో 3000,3200 దాకా అమ్ముతున్నారని మరి ఈ పంట కంకి బయటకు వెళ్లిన పొలాలను పరిశీలించిన ఆ కంకి చిన్న కంకి గా ఉన్నదని ఆ రకంగా చూసినా 20 బస్తాలకు ఎక్కువ అయ్యే అవకాశం లేదని పేర్కొన్నారు కాబట్టి వెంటనే మంగళ సీడ్ యజమాన్యం మండలానికి వచ్చి రైతులతోని చర్చించి రైతులకు న్యాయం చేయాలని ఒకవేళ నీరు అందక ఎండిపోయిన పొలాలను దిగుబడి వచ్చిన పొలాలను మంగళసీడ్ యజమాన్యం ప్రత్యక్షంగా పరిశీలించి న్యాయం చేయాలని ఇప్పటికే సిద్ధి 44 ద్వారా రైతులకు ఎకరాకు 8000 ఆదాయం వచ్చిందని దీని దృష్టిపెట్టుకొని రైతులకు న్యాయం చేయాలని లేని యెడల రైతుల సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బాధిత రైతులు అంతటి ఊశయ్య సామ సత్తిరెడ్డి నూడి సంజీవరెడ్డి ,తుక్కని అమృత రెడ్డి, సోమ మల్లారెడ్డి,ఎండి యాకుబ్ పాషా,శ్రీనివాస్,సమ్మయ్య,తదితరులు పాల్గొన్నారు.

నాయకులకు నచ్చినోళ్ళకే ఇందిరమ్మ ఇళ్ళు

ప్రజపక్షం/వాజేడు: మండలంలో ఇందిరమ్మ ఇళ్ళ కేటాయింపులు కాంగ్రెస్ నాయకుల కనుసన్నల్లో జరుగుతున్నాయని, అసలైన లబ్ధిదారులను పక్కనపెట్టి తమకు నచ్చిన వారికే, ముడుపులు ఇచ్చిన వారికే ఇళ్ళు కేటాయిస్తున్నారని సిపిఎం మండల కార్యద ర్శి కొప్పుల రఘుపతి రావు ఆరోపించారు. తమకు అనుకూలమైన గ్రామపంచాయతీలకు ఎక్కువ ఇళ్ళు కేటాయిస్తూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. గతంలో కేటాయించిన ఇండ్లని కాంగ్రెస్ నాయకులు తమ అనుచరులకు ప్రాధాన్యతనిచ్చార ని రెండో విడతలోనూ సర్పంచ్‌లు చోటా మోటా నాయకులకు కేటాయించుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఇళ్ళ కేటాయింపుల్లో అక్రమ వసూళ్ల ఆరోపణలపై అధికారులు విచారణ జరిపి, నిజమైన అర్హులను ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

కురుమ సంఘం మండల ఉపాధ్యక్షుడికి సన్మానం

ప్రజాపక్షం/గూడూరు;మమబూబాబాద జిల్లా గూడూరు మండల కురుమ సంఘం ఉపాధ్యక్షుడిగా బోల్లెపల్లి గ్రామానికి చెందిన కాలే కుమారస్వామి ఎన్నికయ్యారు. ఈసందర్భంగా ఆయనను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఆయనకు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో గూడూరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ధారావత్ బాలాజీ నాయక్ నెక్కొండ మార్కెట్ వైస్ చైర్మన్ ఎడ్ల నరేష్ రెడ్డి మండల యూత్ అధ్యక్షుడు బొల్లి కొండ మధు సినియర్ నాయకులు అర్రెం వీరస్వామి పూజారి శంకర్ రసమల యాకయ్య పెరాల సురేందర్ మోహన్ రసమల్ల రాములు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు నల్ల నర్సింహులు చిత్రపటం అందజేత

ప్రజాపక్షం/దేవరుప్పుల: మండలంలోని కడవెండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు తెలంగాణ సాయుధ పోరాట యోధుడు నల్ల నరసింహులు చిత్రపటాన్ని నల్ల అరుణ, సుందర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఏల సుందర్ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీయుల త్యాగాలు, పోరాట చరిత్రను విద్యార్థులకు తెలియజేయడం ద్వారా సామాజిక చైతన్యం పెంపొందుతుందని అన్నారు.ఈ క్రమంలో హెచ్ఎం రాజు, ఇంచార్జి హెచ్ఎం నీరజ, ఉపాధ్యాయులు మోహన్, వెంకటేశ్వర్లు, మంజుల, తులసి, మాధవి, ప్రణీత, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

చిన్నారిని ఆశీర్వదించిన సర్పంచ్

ప్రజాపక్షం/దేవరుప్పుల: మండల కేంద్రంలోని కొత్త కాలనీకి చెందిన తోటకూరి రాములు లింగమ్మ తన మనుమడికి పుట్టిన రోజు వేడుక నిర్వహించగా సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్ హాజరై చిన్నారిని ఆశీర్వదించి చిన్నారి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు వెంకన్న, యాదగిరి, వెంకట రెడ్డి, సోమయ్య, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

బాధితుడికి మాజీ సర్పంచ్ పరామర్శ



ప్రజాపక్షం/మహాదేవపూర్;మండలంలోని కుదురుపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు సొన్నారి రమేష్ కుక్క కాటుగురై తీవ్ర గాయాలతో బాదపడుతుండగా శనివారం మహాదేవపూర్ మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు పరామర్శించారు.ఈ సందర్భంగా బాదితుని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని మనోధైర్యం నింపారు.ఈ కార్యక్రమంలో ఎడపల్లి మాజీ ఉప సర్పంచ్ చేకుర్తి శ్రీనివాస్,బిఆర్ఎస్ నాయకులు గోగుల నాగేందర్,చేకుర్తి దేవరాజు,గోమాస రాజబాపు పాల్గొన్నారు.

ఉద్యోగులకు పదవి విరమణ సహజమే ఎంపిడివో

ప్రజాపక్షం/రేగోడు : ఉద్యోగులు పదవి విరమణ పొందడం సహజమే అని వారు చేసిన సేవలు గుర్తింపుగా ఉంటాయని ఎం పిడివో శ్రీనివాస్ తెలిపారు శనివారం మం డల పరిషత్ సూపర్డెంట్ రమేష్ పదవి విర మణ అభినందన సభ నిర్వహించారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రమే ష్ చేసిన సేవలను కొని ఆడారు పదవి విర మణ తర్వాత కుటుంబం పిల్లలతో ఆరోగ్య ంగా ఉండాలంటూ తెలిపారు ఈ కార్యక్ర మంలో ఎంఈఓ గురునాథ్ గ్రామ కార్యద ర్శులు అధికారులు నాయకులు ఉన్నారు.

సిపిఐ నాయకుడు మేకల రవికి సంతాపం



ప్రజాపక్షం/చేర్యాల : సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు, మాజీ వరంగల్ జిల్లా కార్యదర్శి మేకల రవి మృతి పట్ల చేర్యాల సీపీఐ నా యకులు శనివారం చేర్యాల మండలంలోని ముస్త్యాల గ్రామంలోని పార్టీ గద్దె వద్ద పార్టీ జెండాను అవనతం చేసి నివాళులర్పించా రు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యుడు ఈరి భూమయ్య, ఏఐవైఎఫ్ జిల్లా నాయకుడు గూడెపు సుదర్వన్ సిపిఐ శాఖ కార్యదర్శి మానేపల్లి కిష్టయ్య, సీనాయర్ నాయకులు స్వామిదాస్, పాల్గొన్నారు.

ట్రీట్మెంట్ పేరుతో మహిళలతో అసభ్య ప్రవర్తన..

*** ఆర్ఎంపీ వైద్యుడి ఇంటిపై లింగారెడ్డి-పల్లి వార్డు సభ్యుల దాడి.. కారు దగ్ధం..**
*** లింగారెడ్డిపల్లిలో రాస్తారోకో చేపట్టిన గ్రామస్తులు**
*** కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న వన్ టౌన్ పోలీసులు..**

ప్రజాపక్షం/ సిద్దిపేట : సిద్దిపేట మున్సి పల్ పరిధిలోని 1వ వార్డు లింగారెడ్డిపల్లిలో ఆర్ఎంపీ వైద్యుడు కరుణాకర్ మహిళలను లైంగికంగా వేధిస్తూ బ్లాక్‌మెయిల్ చేస్తున్నా డని ఆరోపిస్తూ వార్డు సభ్యులు రోడ్డు పై ఆందోళనకు దిగారు. సిద్దిపేట, లింగారెడ్డి పల్లి ప్రధాన రహదారిపై ధర్నా, రాస్తారోకో నిర్వహించి బాధ్యుడిపై కఠిన చర్యలు తీసు కోవాలని డిమాండ్ చేశారు. కొంతకాలంగా వైద్యుడి వేధింపులతో విసిగిపోయిన ఓ బాధితురాలి భర్త ఆగ్రహంతో కరుణాకర్ ఇంటిపై దాడి చేసి, కారుకు నిప్పంటించి నట్లు సమాచారం. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని విచారణ చేపట్టారు. ఆర్ఎంపీ కరుణాకర్‌పై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించి నట్లు పోలీసులు వెల్లడించారు. గతంలోనూ ఆయనపై లైంగిక వేధింపుల కేసులు ఉన్నా యని వార్డు సభ్యులు ఆరోపించారు. మహి ళలపై వేధింపులకు పాల్పడుతున్న వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు ఆర్ ఎంపీ వృత్తి నిర్వహణకు సంబంధించిన అనుమతులు రద్దు చేయాలని ఈ సంద ర్భంగా వారు డిమాండ్ చేశారు.

ఎఐటియుసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



ప్రజాపక్షం/సిద్దిపేట : ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటియూసి) 107వ ఆవిర్భావ దినోత్సవ వేడు కలను శనివారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వ హించారు. సిద్దిపేట పట్టణంలోని ఎర్ర గురువారెడ్డి భవనం వద్ద ఏఐటియూసి జెండాను జిల్లా ప్రధాన కార్యదర్శి కిష్టా పురం లక్ష్మణ్ ఆవిష్కరించారుస. అనంతరం ఆయన మా ట్లాడుతూ భారత దేశంలోనే 1920 అక్టోబర్ 31న ఏర్ప డిన మొట్టమొదటి కార్మిక సంఘం ఎఐటియుసిఅని అ న్నారు. మే డే స్ఫూర్తితో సాధించుకున్న ఎనిమిది గం టల పని దినాన్ని హరించి 12 గంటల పని విధానాన్ని ప్ర వేశ పెట్టబడుతున్నది బీడీ పారిశ్రామపై జీఎస్టీ విధించి పారిశ్రా మలను లేకుండా చేయాలని చూస్తున్నారని అసంఘటి తరంగంలో పనిచేస్తున్న అమాలి కార్మికులకు సమగ్ర సం క్షేమ చట్టాన్ని అమలు చేయాలని అన్నారు అంగన్వాడి ఆశ మధ్యాహ్నం భోజనం కార్మికులంతా కేంద్ర ప్రభుత్వ స్కీం వర్కర్స్ లో పనిచేస్తున్న లక్షలాదిమంది శ్రమ దోపిడికి గుర వుతూ తక్కువ వేతనాలతో ఎక్కువ గంటలు పని చేస్తున్నార ని ఆయా రంగాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు కార్మికుల ను ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలని అన్నారు కేంద్ర ప్రభుత్వ ం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై రాబోయే రో జుల్లో కార్మికుల సమస్యలపై ఏఐటియుసి నిరంతరం కా ర్మికుల పక్షాన కార్మికులకు హక్కులు సాధించేవరకు పో రాటం చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు మల్లేశం,చంద్రం ,సహాయ కార్యదర్శి బిక్షపతి, కోశాధికారి గోవిందారం, బాలయ్య, నాయకులు రాజు, మురళి,ఐలయ్య, రాజు పాల్గొన్నారు.

'మిస్టర్ కూల్ 'అనుముల కర్ణాకర్ రెడ్డికి ఘన వీడ్కోలు



ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట : పదవులు ఎన్నో వస్తాయి.. బాధ్యతలు ఎన్నో నిర్వహిస్తారు... కానీ చేసిన సేవలతో విద్యార్థులతో పాటుగా ప్రతిఒక్కరి మనుసుల్లో శాశ్వత స్థానం సంపాదించుకునే వారు కొందరే! ఆ కోవకు చెందిన విద్యావేత్తగా మిస్టర్ కూల్‌గా విద్యావ్యవస్థలో తన దైన ముద్రను వేసారు అనుముల కరుణాకర్ రెడ్డి. చరిత్ర కేవలం పుస్తకం కాదు, మన భవిష్యత్తును నిర్మించే మార్గద ర్శకం అని, ప్రత్యక్ష అనుభవంతోనే చరిత్రపై విద్యార్థుల్లో ఆసక్తి పెంపొందుతుందని, ఈ దశలో చరిత్రను తెలుసుకు న్న వాడే చరిత్రను సృష్టించగలడు అనే నానుడికి పూర్తి ఆద ర్శంగా నిలుస్తూ, ధూల్మిట్ట మండల విద్యాశాఖ అధికారి గా, ధూల్మిట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపా ధ్యాయులుగా కాంప్లెక్స్ ఎచ్ఎంగా అనుముల కర్ణాకర్ రెడ్డి విద్యా ప్రస్థానంలో ధూల్మిట్ట పాఠశాలలో చెరగని ముద్రను వేశారు. సిద్దిపేట జిల్లా ధూల్మిట్ట మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా కాంప్లె క్స్ ఎచ్ఎంగా, మండల విద్యాశాఖ అధికారిగా ఉన్న అను ముల కర్ణాకర్ రెడ్డి అక్టోబర్ 31 శనివారంతో పదవి విరమ ణ వేడుకలు పాఠశాల ప్రాంగణంలో తోటి పాఠశాల ఉపా ధ్యాయులు ఘనంగా నిర్వహించారు.జిల్లాలోని పలు మ ండలాల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయ బృం దా లు, ఉపాధ్యా య సంఘాల నాయకులతో పాటుగా కర్ణాక ర్ విద్యార్థ లు, పలువురు ప్రముఖులు కరుణాకర్ రెడ్డి విద్యా సేవలను ప్రశంసించారు. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందుతున్న ధూల్మిట్ట మండల విద్యాశాఖ అధికారి, ధూ ల్మిట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయు లు అనుముల కర్ణాకర్ రెడ్డి మాట్లాడుతూ, ధూల్మిట్ట పాఠ శాల, గ్రామ ప్రజలు, విద్యార్థులు, తల్లిదండ్రులు తన కు అ ందించిన ప్రోత్సాహం, అభిమానం జీవితాంతం మరువలే నని భావోద్వేగంగా పేర్కొన్నారు. తన సుదీర్ఘ విద్యా ప్ర స్థా నంలో ధూ ల్మిట్ట తనకు ప్రత్యేకమైన అ నుబంధాన్ని, మ ర చిపోలేని అ నుభూతులను అందించి ందన్నారు. ఈ సం దర్భంగా విద్యార్థులు ని ర్వహించిన సా ంస్కృతిక కార్యక్ర మాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కా ర్యక్రమంలో వి శ్రాంతి ఉపాధ్యాయులు, పా ఠశాల ఉపాధ్యాయుల బృం దం, విద్యార్థిని, తల్లిదండ్రులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

వ్యతిరేక విధానాలపై ఎఐటియూసి రాజీలేని పోరాటం



ప్రజాపక్షం/చేర్యాల : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్య లపై నిరంతరం రాజీలేని పోరాటాలు, ఉద్యమాలు నిర్వహి స్తామని ఏఐటీయూసి జిల్లా ఉపాధ్యక్షులు అందె అశోక్ అన్నారు. చేర్యాల పట్టణ కేంద్రంలో ఏఐటీయూసి 107వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం గాంధీ సెంటర్‌లో సంఘం జెండాను ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా ఏఐటీయూసి సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు అందె అశోక్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కేంద్రం లేబర్ కోడ్‌లతో కాలరాస్తోందని విమర్శించారు. కార్మిక వ్యతిరేక విధానా లకు వ్యతిరేకంగా కార్మికులంతా ఐక్యంగా ఉద్యమించా లని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్య భవన నిర్మాణంలో నిర్లక్ష్యం..!



ప్రజాపక్షం/టేక్మాల్ : ప్రజలకు మెరు గైన వైద్య సేవలు అందించాల్సిన ప్రాథ మిక ఆరోగ్య కేంద్రం నిర్మాణమే నిర్ల క్ష్యానికి నిలువుటద్దంగా మారుతోం దన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కోట్లాది రూపాయల ప్రజాధనంతో చేపట్టిన పనులు రెండేళ్లు గడుస్తున్నా కొలిక్కి రాకపోవడం, నిర్మాణ నాణ్యతపై స్థానికులు అను మానాలు వ్యక్తం చేస్తుండటంతో ఎల్లుపేట పీహెచ్‌సీ నిర్మాణం చర్చనీయాంశంగా మారింది. కాంట్రాక్టర్ ఇష్టా రాజ్యంగా పనులు చేస్తున్నారన్న ఆరోపణల నేపథ్యంలో సంబంధిత అధికారుల పర్యవేక్షణ తీరుపై ప్రజలు ప్రశ్నలు సంధిస్తున్నారు. మండల పరిధిలోని ఎల్లుపేట గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి 2024లో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా రూ.2.45 కోట్ల నిధులు మంజూరు చేసి శంకుస్థాపన చేశారు. అయితే రెండేళ్లు కావస్తున్నా నిర్మాణ పనులు పూర్తి కాకపోవడంతో ఎల్లుపేటతో పాటు పరిసర గ్రామాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రావడం లేదు. ప్రస్తుతం భవన నిర్మాణం స్లాబ్ స్థాయి వరకు మాత్రమే చేరుకుంది. ప్రజలకు అత్యవసరమైన వైద్య సేవలు అందిం చాల్సిన ఆసుపత్రి నిర్మాణంలో ఇంత జాప్యం ఎందుకు జరుగుతోంది? కాంట్రాక్టర్‌కు విధించిన గడువు ఎం? ఇప్పటివరకు ఎంత మేర నిధులు ఖర్చు చేశారు..? నిర్మాణ నాణ్యతను పరిశీలించిన అధికారులు ఎవరు? అనే అంశా లపై స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఇప్పటికైనా ఉన్న తాధికారులు స్పందించి ఎల్లుపేట పీహెచ్‌సీ నిర్మాణ పను లను క్షేత్రస్థాయిలో పరిశీలించి, నాణ్యతా ప్రమాణాలపై సమగ్ర విచారణ చేపట్టాలని, పనులను వేగవంతం చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఎల్లుపేటతో పాటు పరిసర గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

మూఢనమ్మకాలను వీడాలి

ప్రజాపక్షం/టేక్మాల్ : మంత్రాలు, చేతబడి, బాణామతి వంటివి మూఢనమ్మకాలేనని ్ధనమ్మకాలేనని ఎస్సై ఆరవింద్ కుమార్, సాంఘిక సమానత్వ సేవా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పులేటి నరేష్ అన్నారు. మెదక్ జిల్లా ఎస్పీ డి.శ్రీనివాసరావు ఆదేశాల మేరకు శుక్రవారం ్రకవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండల పరిధిలోని ఎల్లుపేట గ్రామంలో మూఢనమ్మకాల నిర్మూ లనపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పో లీస్ కళాబృందం సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా అవగాహన క ల్పించింది. ఉప్పులేటి నరేష్ సైన్స్ మ్యాజిక్ షో నిర్వహించారు. ఇ సుక నుంచి నాణేలు తీయడం, విద్యార్థి చేతిపై కిరోసిన్‌తో మ ం టలు వెలిగించడం, నోటిలో మంటలు వెలిగించడం, పచ్చి వేపాకు లపై నీటితో మంటలు రాకుండా చేయడం, ఇనుప చువ్వను నాలు కకు గుచ్చుకున్నట్లు చూపించడం వంటి ప్రదర్శనలు నిర్వహించి వాటి వెనుక ఉన్న శాస్త్రీయ అంశాలను వివరించారు. ఈ కార్యక్ర మంలో నర్సింహారెడ్డి, ఉప సర్పంచ్ కుమ్మరి లక్ష్మయ్య, వార్డు సభ్యులు కే.కమలాకర్, పెద్ద దర్శనం బాలమలే స్, అశోక్, కే.లక్ష్మి , లక్ష్మి , జక్కుల పోచయ్య, షేక్ బేగం జాన్, పోలీస్ కళా బృందం సభ్యులు సురేందర్, ఇసాక్ పాల్గొన్నారు.

ఓటర్ల హక్కులను హరించే కుట్రే ఎస్ఐఆర్

ప్రజాపక్షం/మెదక్ : అర్హులైన ఓటర్ల పేర్లను తొలగించే కుట్రలో భాగంగానే ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియ కొనసాగు తోందని ఆరోపిస్తూ అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) మెదక్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. పాత ఓటరు జాబితాల్లో పేర్ల వ్యత్యాసాలను సాకుగా చూపుతూ నోటీసులు జారీ చేయడం, పూర్వీకుల గుర్తింపు పత్రాలను కోరడం పేదలు, వృద్ధులు, నిరక్ష రాస్యులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోందని విమర్శించారు. ఓట రు జాబితా సవరణలో పారదర్శకత పాటించాలని, అర్హులైన ఒక్క ఓటరు పేరు కూడా తొలగించకుండా చర్యలు తీసుకోవాలని డి మాండ్ చేశారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో జరుగుతున్నట్లు ఆరోపణ లు ఎదుర్కొంటున్న అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించాలని, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ నైతిక బాధ్యత వ హి స్తూ రాజీనామా చేయాలని కోరారు. ప్రజాస్వామ్య, రాజ్యా ం గ విలువల పరిరక్షణకు దేశవ్యాప్తంగా ఉద్యమాలు కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మెదక్ డివిజన్ కార్యద ర్శి సూర్యతేజ, నాయకులు శ్రీకాంత్, లడ్డు, నవపాల్ పాల్గొన్నారు.

కక్షిదారులకి సత్వరమే న్యాయం అందలి

ప్రజాపక్షం/నర్సాపూర్ : కక్షిదారులకి సత్వరమే న్యాయం అంద లనీ తెలంగాణ రాష్ట్ర గౌరవ హై కోర్టు జర్జి ప్రవీణ్ కుమార్ అన్నారు. శనివారం నర్సాపూర్ లో ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నర్సాపూర్ కోర్టు ప్రాంగణానికి చేరుకున్న గౌ హై కోర్టు జర్జి కి పూర్ణ కుంభం తో స్వాగతం పలికారు. ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. కోర్టు ప్రాంగణంలో గౌ హై కోర్టు జర్జి మొక్కను నాటి, నీటిని పోశారు. అనంతరం కోర్టు ప్రాంగణంలో సమావేశాన్ని జ్యోతి ప్రజ్వలన తో ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రగౌ, హై కోర్టు జర్జి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, కక్షిదారులకి సత్వరమే న్యాయం అందా లన్నారు. న్యాయవాది వృత్తిలో ఉన్న న్యాయవాదులందరూ ఈ ధర్మాన్ని పాటించి, అన్యాయాన్ని సహించొద్దన్నారు. బారసోసి యేషన్, బెంచ్ అన్నదమ్ముల అనుబంధాన్ని కొనసాగించాల న్నారు. ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలని, జీవితంలో అమ్మను మించిన గురువు లేరన్నారు. జిల్లాలోని కోర్టు ప్రాంగణాల్లో ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేసి త్రాగునీటి ఇబ్బంది తీర్చాలని, కక్షిదా రులకు మహిళా శక్తి క్యాంటీన్ ద్వారా అతి తక్కువ ధరలో భోజనం ఏర్పాటు చేయించాలని జిల్లా కలెక్టర్ కు వివరించారు. బారసోసియేషన్ సభ్యులు మెమెంటో అంది ంచి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, ఎస్పీ దివి శ్రీనివాసరావు, అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, శుభపల్లి అడిషనల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి మెదక్, రూబీనా ఫాతిమా సివిల్ జడ్జి సెక్రటరీ డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అతరిటీ మెదక్, శ్రీసాయి ప్రభాకర్, మెదక్ మొబైల్ కోర్ట్, ఎస్ ఎ మ్‌టి సుచరిత, జూనియర్ సివిల్ జడ్జి అల్లదుర్గ, ఎం.హేమలత, జూనియర్ సివిల్ జడ్జి నర్సాపూర్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, బార్ మెంబర్స్, వివిధ అడ్వకేట్ బార్ అసోసియేషన్స్ తదితరులు పాల్గొన్నారు.

బివీఆర్ఐటితో ఆటోమోటివ్ టెస్ట్ సిస్టమ్స్ అవగాహన ఒప్పందం



ప్రజాపక్షం/నర్సాపూర్ : బి.వి.రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (బీవీఆర్ఐటీ), ఆటోమోటివ్ టెస్ట్ సిస్టమ్స్ (ఏటీఎస్) సంస్థల మధ్య శనివారం అవగాహన ఒప్పందం కుదిరింది. కళాశాల ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ వైస్ చైర్మన్ ఆర్.రవిచంద్రన్ రాజగోపాల్, ఏటీఎస్ మేనేజింగ్ డైరెక్టర్ రామనాథన్ శ్రీనివాసన్ ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందంలో భాగంగా కళాశాలలో ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీ) ప్రత్యేక ప్రయోగశాలను ఏర్పాటు చేయనున్నారు. ఈ సందర్భంగా ఏటీఎస్ మేనేజింగ్ డైరెక్టర్ రామనాథన్ శ్రీనివాసన్ మాట్లాడుతూ తమ సంస్థ ఆటోమొబైల్ రంగంలో అత్యాధునిక పరీక్షా సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిస్తోందని, వాహనాల నాణ్యత, భద్రతా ప్రమాణాల మెరుగుదలకు కృషి చేస్తోందని తెలిపారు. ఆటోమోటివ్ టెస్టింగ్, ఆటోమేషన్, సాఫ్ట్ వేర్ అభివృద్ధి, డేటా విశ్లేషణ, ఇంజినీర్లకు శిక్షణ వంటి సేవలను అందిస్తున్నట్లు వివరించారు. విద్యార్థులు ప్రయోగశాల సదుపాయాలను సద్వినియోగం చేసుకుని సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ వైస్ చైర్మన్ రవిచంద్రన్ రాజగోపాల్ మాట్లాడుతూ, ఈ భాగస్వామ్యంతో విద్యార్థులకు ప్రత్యక్ష శిక్షణ, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు, ఇంటర్న్షిప్లు, పరిశోధన ప్రాజెక్టుల్లో అవకాశాలు లభిస్తాయని, పరిశ్రమలు, విద్యాసంస్థల మధ్య సమన్వయాన్ని పెంపొందించడమే ఒప్పంద లక్ష్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా॥ సంజయ్, దూబే స్వాగతం పలుకగా, ప్రొఫసర్ ఆఫ్ ప్రాక్టీస్ సంజయ్, నిబాంధే ప్రయోగశాల ప్రయోజనాలను వివరించారు. డైరెక్టర్ డా॥ కె.లక్ష్మీ ప్రసాద్, విభాగాధిపతులు డా॥ ఎ.వరుణ్, డా॥ సుబి రామారెడ్డి, డా॥ సంజీవ్ రెడ్డి, విష్ణు మోటార్, స్పోర్ట్స్ ప్రాజెక్ట్ మేనేజర్ మనోనీత్ సింగ్, డా॥ డి.వి. రాజు, డా॥ ఆర్.ముత్తలగు, డీన్లు, అధ్యాపకులు, మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ విద్యార్థులు, మేనేజర్ బాపిరాజు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

భారత దేశ నిర్మాణంలో ''పటేల్ ''పాత్ర కీలకం...



ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్: భారతదేశంలోని అనేక సంస్థానాలను ఏకం చేసి అఖండ భారత్ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన మహానీయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అని బిజెపి సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్ అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి పరిష్కరించుకుని పార్టీ నాయకులతో కలిసి బిజెపి కార్యాలయంలో శనివారం సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సినీయర్ నాయకులు వంగ రామచంద్రారెడ్డి, గుండ్ల జనార్ధన్, తుంగ కనకయ్య, పుల్లూరు రాజు, కాసన గొట్టు సంతోష్, ముచ్చర్ల నాగ రాజు, అరిగే యాదగిరి, సుతారి కార్తీక్, బర్ల నాని తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ రికార్డులను పరిశీలించిన డిపిఓ

ప్రజా పక్షం/రేగోడు : గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పారిశుద్ధ్యం తాగునీటి పై అప్రమత్తంగా ఉండాలని మెదక్ జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య అన్నారు శనివారం రేగోడు లింగంపల్లి పోచారం ఆర్ ఇటిక్యాల గ్రామ పంచాయతీ రికార్డులను పరిశీలించారు గ్రామంలో పరిశుభ్రత పనులు ఎప్పటికప్పుడు బ్లీచింగ్ పౌడర్ వేయాలని అన్నారు. అర్హులకు చేయూత పింఛన్ పరిశీలించి పంపించాలని అర్హులకు పింఛన్ రాకపోతే అధికారులదే బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ గంగాధర్ పంచాయతీ కార్యదర్శులు సర్పంచులు ఉన్నారు.

కస్తూర్బా విద్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ : ఎంపిడిఓ

ప్రజాపక్షం/రేగోడు: మండల కేంద్రంలోని కస్తూర్బా విద్యాలయం ఎంపీడీవో శ్రీనివాస్ ఆకస్మికతగా తనకి నిర్వహించారు అనంతరం సాయంత్రం అల్పాహారం పరిశీలించారు నాణ్యతమైన ఆహారం అందించాలని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అన్నారు అనంతరం ఆయన విద్యార్థులతో మాట్లాడి ఏవైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకురావాలని ఎవరికీ భయపడే అవసరం లేదని ఆయన అన్నారు. బాత్రూంలో లేక ఇబ్బందికరంగా ఉంది అని అన్నారు నెలలు గడుస్తున్న ఇంకా పూర్తి కావడం లేదని అన్నారు ఈ కార్యక్రమంలో కస్తూర్బావిద్యాలయం ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు ఉన్నారు.

రవి మృతి తీరని లోటు.. కుటుంబానికి అండగా ఉంటాం

మాజీ ఉపసభాపతి పద్మా దేవేందర్ రెడ్డి
మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి



ప్రజాపక్షం/పాపన్నపేట : మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త ఏదుపాల రవి బ్రెయిన్ స్ట్రోక్తో మృతి చెందిన విషయం తెలుసుకున్న మాజీ ఉపసభాపతి పద్మా దేవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శేఖర్ రెడ్డి లు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కొత్తపల్లి గ్రామానికి చేరుకొని రవి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రవి భార్య, పిల్లలను ఓదార్చి మనోధైర్యం కల్పించారు. కుటుంబ పెద్దను కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. రవి మృతి పార్టీకి, కుటుంబానికి తీరని లోటని పేర్కొంటూ విచారం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం రవి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఈ కష్టకాలంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పద్మ జగన్, ఉప సర్పంచ్ రాము, మండల సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు జగన్, గ్రామ పార్టీ అధ్యక్షుడు రామకృష్ణయ్య, మాజీ సర్పంచులు గురుమూర్తి గౌడ్, లింగారెడ్డి, బద్రి, మల్లేశం, నాయకులు దుర్గాదాస్, సోమశేఖర్, రాజు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

స్టీల్ పరిశ్రమపై గ్రామస్థుల ఫిర్యాదు



ప్రజాపక్షం/మనోహరాబాద్ : మనోహరాబాద్ మండలంలోని రంగాయపల్లి గ్రామ శివారులో ఉన్న ఎంఎస్ అగర్వాల్ స్టీల్ పరిశ్రమపై గ్రామ పాలకవర్గ సభ్యులు అటవీ శాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. పరిశ్రమ నిర్మాణం చేపట్టే క్రమంలో కొంత అటవీ భూమిని ఆక్రమించి ప్రహరీ గోడ నిర్మించారని వారు ఆరోపించారు. అంతేకాకుండా పరిశ్రమ నుంచి వెలువడుతున్న దుమ్ము, ధూళి కారణంగా పరిసర ప్రాంతాల్లోని చెట్లు తీవ్రంగా దెబ్బతింటున్నాయని, అవి క్రమంగా చనిపోతున్నాయని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అటవీ సంపదను కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని పేర్కొన్నారు. అటవీ భూమి ఆక్రమణ ఆరోపణలపై సమగ్ర విచారణ చేపట్టి,పర్యావరణానికి నష్టం కలిగిస్తున్న పరిశ్రమపై తగిన చర్యలు తీసుకోవాలని అటవీ రేంజ్ అధికారిని కోరుతూ శనివారం వినతిత్రం అందజేశారు. పరిశ్రమ వల్ల అటవీ ప్రాంతానికి జరుగుతున్న నష్టాన్ని అరికట్టి, పచ్చదనాన్ని పరిరక్షించాలని గ్రామ పాలకవర్గ సభ్యులు బాబు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

కరువు మండలంగా ప్రకటించాలని బిఆర్ఎస్ రాస్తారోకో



ప్రజాపక్షం / హుస్నాబాద్ : హుస్నాబాద్ మండలంను కరువు మండలంగా ప్రకటించాలని కోరుతూ శనివారం నియోజకవర్గ కేంద్రంలో బిఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పెరుక భాగ్యరెడ్డి ఆధ్వర్యంలో ఆక్కన్నపేట చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించి ఆనంతరం ఆర్ డి వో కార్యాలయంలో ఆర్ డి వో కార్యలయం అధికారికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆసమర్ధ పాలన వల్ల కరువు నేల కొందని ఆరోపించారు. తెలంగాణకు తల మానికంగా నిర్మించిన కాళ్వేశ్వరం ప్రాజెక్టు కూలి పోతుందని మరమత్తు పేరుతో నీళ్లు నింపకుండ వేల క్యూసెక్కుల నీరు వృదగా పొయిందని అన్నారు. దేశ వ్యాప్తంగా ఎల్ని వో ప్రభావంతో కరువు ఏర్పడుతుందని నివునులు అధికారులు మోత్తుకున్న నిద్ర మత్తులో ఉన్న పాలకులు వర్ష కాలం లో కురిసిన వర్షం వేల క్యూసెక్కుల నీళ్లు వృదగా పోయిన సోయిలేదని ఆరోపించారు. మెట్ట ప్రాంతంమైన హుస్నాబాద్లో ఉన్న ఒక గౌరవెల్లి ప్రాజెక్టును 90 శాతం పూర్తి ఆయినప్పటికిని 10 శాతం మిగిలి ఉన్న పని కూడ పూర్తి చేయకుండ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. హుస్నాబాద్ ను కరువు మండలంగా ప్రకటించడంలో మంత్రి పొన్నం నిర్లక్ష్యం వహించారిని ఆరోపించారు. కరువు వస్తుందని ఎవ్వకు పంటలు వేయవద్దని రైతులను భయపెట్టిస్తున్నారు. ప్రభుత్వ ప్రకటించిన మండలాల్లో హుస్నాబాద్ను ఎందుకు ప్రకటించలేదని ప్రశ్నించారు. నియోజకవర్గంలో దాదాపు ఎక్కడ కూడ పూర్తి స్థాయితో సాగు చేయలేదని గ్రామాల్లో చెరువులు కుంటలు బావుల నీళ్లు లేక పంటలు వేయక రైతులు ఆర్థిక ఇబ్బదులు పడుతున్నారని అన్నారు. ఇప్పటికైన ఆధికారులను గ్రామాల్లో పంటలను బావుల నీటి తీరువను పరిశీలించి వెంటనే కరువు మండలంగా ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బాగ్యరెడ్డి, కార్యదర్శ చిత్తారి శ్రీనివాస్, మార్కెట్ మాజీ చైర్మెన్ తిరుపతిరెడ్డి, మాజీ ఎంపిపి మానస, జడ్పిటీసీ మంగ, కౌన్సిలర్లు రవిందర్ గాదెపాక, వాలసుప్రజానవీన్రావు, బొల్లిశ్రీనివాస్ బొజు రమరవిందర్, వెంకట్రాంరెడ్డి, బీలునాయక్, ఆస్వర్, రాజిరెడ్డి, పందిల్ల సర్పంచు రమేశ్, బండి పుష్ప, ఆశ్వని, లక్ష్మన్నాయక్, శంకర్రెడ్డి, శ్రీనివాస్గైదు, సతీష్, తో పాటు నాయకులు పాల్గొన్నారు.

హుస్నాబాద్లో మాజీ ప్రధాని ఇందిరగాంధీ వర్ధంతి వేడుకలు.

ప్రజాపక్షం / హుస్నాబాద్ : భారతదేశ మాజీ ప్రధాని ఇందిర గాంధీ వర్ధంతి వేడుకలను హుస్నాబాద్ లో ఆక్కన్నపేట చౌరస్తాలో ఆమె చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించి వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ గ్రంధాలయ చైర్మెన్ కేడం లింగమూర్తి మాట్లాడుతూ దేశ ప్రధానిగా దేశ ప్రగతికి పేదరిక నిర్మూలనకు ఇందిర గాంధీ చేసిన సేవలు మరువలేనివని ఆన్నారు. దేశం కోసం గాంధీ కుటుంబం తమ ప్రాణాలను త్యాగం చేశారని ఆన్నారు. ఉక్కు మహిళగా ప్రపంచంలోనే రెండవ మహిళ ప్రధానిగా భారత దేశ తొలి మహిళ ప్రధానిగా ఆమె సేవలు మరువలేనివన్నారు. పెదప్రజల కొసం 20 సూత్రల పథకను తీసుకువచ్చిన నాయకురాలని పేర్కోన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సింగిల్ విండో చైర్మెన్ బొల్లిశెట్టి శివయ్య, మున్సిపల్ చైరెపర్సన్ దండి లక్ష్మి కొమురయ్య, వైస్ చైర్మెన్ చిత్తారి పద్మ రవిందర్పటేల్, కౌన్సిలర్లు సంపత్, సరోజన, నాయకులు రాజయ్య, రాములు, రాజిరెడ్డి, వీరన్న , పూదరి వరప్రసాదుకౌన్సిలరు, తదితరులు పాల్గొన్నారు.

వ్యాపార లైసెన్సులు తప్పనిసరిగా తీసుకోవాలి



ప్రజాపక్షం/కొమురవెల్లి : గ్రామ పంచాయతీ పరిధిలో నిర్వహిస్తున్న ప్రతి దుకాణం, వృత్తి, వ్యాపార సంస్థ తప్పని సరిగా గ్రామ పంచాయతీ నుంచి ట్రేడ్ లైసెన్స్ పొందాలని పంచాయతీ కార్యదర్శి చిలుక కరుణాకర్ తెలిపారు. ఈ మేరకు లైసెన్సులు పొందని వ్యాపారులకు నోటీసులు జారీ చేస్తున్నట్లు వెల్లడించారు. గ్రామంలో వ్యాపారాలు నిర్వహించే ప్రతి ఒక్కరూ నిబంధనలను పాటిస్తూ సకాలంలో లైసెన్సులు తీసుకోవాలని సూచించారు. గ్రామ పంచాయతీ అభివృద్ధికి, పారదర్శక పాలనకు వ్యాపారులు సహకరించాలని కోరారు.

పౌర హక్కుల దినోత్సవం



ప్రజాపక్షం / నిజాంపేట : నిజాంపేట మండల పరిధిలోని నర్లాపూర్ గ్రామంలో ప్రతినెల నిర్వహించే పౌర హక్కుల దినోత్సవాన్ని ఎమ్మార్వో ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో శ్రీనివాస్ మాట్లాడుతూ కోనేరు రంగారావు సిఫారసుల మేరకు ప్రతినెల చివరి రోజున మండల పరిధిలోని ఏదో ఒక గ్రామంలో గ్రామ ప్రజలందరి సమక్షంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించి, దళితుల పట్ల అనగారిన వర్గాల పట్ల కుల వివక్ష అంటరానితనం రెండు గ్లాసుల పద్ధతి దేవాలయాల ప్రవేశం లాంటి ఘటనలు జరగకుండా కులమత బేధాలు లేకుండా గ్రామాలలో ప్రశాంత వాతావరణంలో ఉండాలని సూచించారు. ఎంతటి వారైనా ఇలాంటి సంఘటనలకు పేరేపితం చేస్తే చట్టం తన పని తాను చేసుకుపోతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాజేష్, ఉప సర్పంచ్ కుమ్మరి రామచంద్రం,, గ్రామ కార్యదర్శి స్రవంతి,గ్రామ వార్డు సభ్యులు మధు నరేష్ కమ్మరి రవి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో లారీ డ్రైవర్ మృతి



ప్రజాపక్షం/కొండపాక : గుండెపోటుతో లారీ డ్రైవర్ మృతి చెందిన సంఘటన కొండబోక మండలం వెలికట్ట క్రాస్ రోడ్ వద్ద శనివారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. మండలం లోని దుద్దెడ గ్రామానికి చెందిన గాజుల పాటి ముత్యం (68) అనే లారీ డ్రైవర్ వెలికట్ట క్రాస్ రోడ్ వద్ద గల పెట్రోల్ బంక్ లో లారీలో డీజిల్ పోసుకొని స్టార్ట్ చేసే సమయంలో ఛాతిలో నొప్పి వచ్చింది. వెంటనే పక్కకు లారిని నిలిపాడు. నొప్పి ఎక్కువ కావడంతో లారీ లోనే కుప్పకూలాడు. టోల్ ప్లాజా మెడికల్ సిబ్బంది చేరుకొని పరీక్షలు చేయగా మృతి చెందినట్లు నిర్ధారించారు.

అథ్లెటిక్స్‌లో మెరిడియన్ విద్యార్థుల ప్రతిభ..



ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్: ఉమ్మడి మెదక్ జిల్లా స్థాయి ఎస్‌జిఎఫ్ అథ్లెటిక్స్ పోటీల్లో సిద్ది పేట పట్టణ కేంద్రంలోని మెరిడియన్ స్కూల్ విద్యార్థులు నాలుగు పతకాలు సాధించారు. ఎం అమృత 100 మీటర్ల పరుగు పందెంలో స్వర్ణం సాధించగా,ఎస్ లిఖిత, ఆర్‌బి శ్రీకృత హైజంప్‌లో, వసుధ శ్రీకరి డిస్కస్‌త్రోలో రజత పతకాలు సాధించారు. వీరంతా నవంబర్ 2న హైదరాబాద్ గచ్చిబౌలిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. విజేతలను పాఠ శాల డైరెక్టర్లు దేవేందర్ రెడ్డి,రాజవెంకట్ రెడ్డి,ప్రిన్సిపాల్స్ రాజేందర్ రెడ్డి,సౌజన్యలు అభినందించారు.

ప్రతి గుంట భూమికీ లెక్క.. ప్రతి రైతుకూ న్యాయం ఆర్‌డిఓ రమాదేవి



ప్రజాపక్షం/అల్లాదుర్గం : మండలం సీతాన గర్ గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా చేపట్టిన భూభారతి – భూ భరోసా రెవెన్యూ సదస్సును శనివారం నిర్వహిం చారు. ఈ సదస్సుకు ఆర్డిఓ రమాదేవి ముఖ్య అతిథిగా హాజరై గ్రామ ప్రజలకు భూ హక్కు లపై అవగాహన కల్పించారు. ఆమె మాట్లా డుతూ ప్రతి రైతు తన భూమి రికార్డులను సరి చూసుకోవాలని, ఏవైనా తప్పులుంటే వెంటనే సదస్సులోనే అధికారులకు తెలియజేసి సరిది ద్దుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ మల్లయ్య, డిప్యూటీ తహ సిల్దార్ వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొప్పుల శేషారెడ్డి, పంచాయతీ కార్యదర్శి అనిత, గ్రామ జీపీఓ నిర్మల, సర్పంచ్ శోభ, మండల సోషల్ మీడియా కోఆ ర్డినేటర్ జైపాల్, వార్డు మెంబర్లు నాగయ్య, చందర్, నాయకులు సాయిలు, హనుమయ్య, దుర్గయ్య, లక్ష్మయ్య, షరీఫ్, కృష్ణమూర్తి, శంకరయ్య తదితరులు, పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై రైతులకు శిక్షణ

ప్రజాపక్షం/జగదేవ్‌పూర్: మండల పరిధి లోని అలీరాజ్‌పేట గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు పకృతి వ్యవసా యంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. శనివారం నిర్వహించిన ఈ శిక్షణలో ఎఈఒ శరణ్య రైతులకు పకృతి వ్యవసాయం ప్రాము ఖ్యత, సాగు విధానాలు, రసాయన ఎరువుల వినియోగం, పురుగు మందుల వాడకం తగ్గించి సహజవనరులతో పంటలు సాగు చేసే విధానాలపై వివరించారు. అలాగే పకృతి వ్యవ సాయంలో భాగంగా జీవామృతం, ఘనజీవా మృతం,బీజామృతం వంటి సహజ వ్యవ సాయం అవగాహన కల్పించారు. తెలంగాణ రాష్ట్ర ఆర్గానిక్ సర్టిపికెషన్ అథారిటీ పీర్డ్ ఇన్ స్పెక్టర్ ప్రశాంత్ మాట్లాడుతూ పకృతి వ్యవ సాయం చేస్తున్న రైతులు స్కోఫ్ సర్టిఫిట్ జారి చేసే పక్రియ జరుగుతోందని తెలిపారు. పకృతి వ్యవసాయం చేసే రైతులు తమ వివరాలను నమోదు చేసుకోవడంతో పాటు అవసరమైన రికార్డులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు.

బాలలు పనిలో కాదు.. బడిలో ఉండాలే...




ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్: బాలలు పనిలో కాకుండా బడిలో ఉండాలని, ప్రతి ఒక్క బాలబాలికలకు విద్యను అందించడమే లక్ష్యంగా ఆశ్రిత స్వచ్ఛంద సంస్థ కృషి చేస్తోందని సంస్థ కోఆర్డినేటర్ గణేష్ అన్నారు. శనివారం సిద్దిపేట అర్బన్ మండలం బూరుగుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని రామచంద్ర నగర్ వార్డులో బడి మానేసిన బాలి కలను సంస్థ ప్రతినిధులు రమేష్, మౌనిక, వీణ గుర్తించి, బాలికల తల్లిదండ్రులతో మాట్లాడి, బూరుగుపల్లి ప్రాథమి కోన్నత పాఠశాల హెచ్ఎం స్వప్నను సంప్రదించి బాలిక లను పాఠశాలలో చేర్పించారు. అనంతరం ఎన్సాన్‌పల్లి జడ్‌పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో బాలల సంరక్షణ అధి కారి రేష్మ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్యవివాహాల దుష్పరి ణామాలు, బాల కార్మికుల హక్కులు, విద్య ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ బడి మానేసిన పిల్లలను గుర్తించి తిరిగి పాఠశాలల్లో చేర్పించడంతో పాటు బాలల హక్కులపై అవగాహన కల్పి స్తున్నట్లు తెలిపారు. బాల్యవివాహాలు బాలల భవిష్యత్తును దెబ్బతీస్తాయని, బాల కార్మిక వ్యవస్థకు దూరంగా ఉండి ప్రతి బాలుడు, బాలిక చదువుకోవాలని పిలుపునిచ్చారు. బాలల హక్కులను కాపాడుతూ వారి ఉజ్వల భవిష్యత్తుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని కోరారు.

మెదక్‌ను కరువు జిల్లాగా ప్రకటించాల్సిందే



ప్రజాపక్షం / మెదక్ : మెదక్ జిల్లాలో నెలకొన్న వర్షా భావ పరిస్థితులు, పంట నష్టాలను సమగ్రంగా పరిశీలించి మెద క్‌ను కరువు జిల్లాగా ప్రకటించాలని రౌండ్ టేబుల్ సమా వేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. శనివారం మెదక్ సిటిజన్స్ ఫోరం, తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (హెచ్143), తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐజేయూ), రైతు స్వరాజ్య వేదిక, మెదక్ స్టడీ సర్కిల్ సంయుక్త ఆధ్వర్యంలో సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, మండ లాన్ని యూనిట్‌గా తీసుకొని కరువు పరిస్థితులను అంచనా వేయడం వల్ల వాస్తవ పంట నష్టం వెలుగులోకి రావడం లేదన్నారు. గ్రామాన్ని యూనిట్‌గా తీసుకొని సాగు, వర్ష పాతం, దిగుబడి, పంట నష్టాలను శాస్త్రీయంగా అంచనా వేయాలని కోరారు. మంజీరా జలాలపై మెదక్ రైతులకు తొలి ప్రాధాన్యం ఇవ్వాలని, పంట నష్టపోయిన రైతులకు పరిహారం, కరువు సహాయక చర్యలు అందించాలని డిమాండ్ చేశారు. రైతు వ్యతిరేక విధానాలను విడనాడి, క్షేత్రస్థాయి సమస్యలకు పరిష్కారం చూపాలని సూచిం చారు. ప్రభుత్వం స్పందించకుంటే రైతులు, ప్రజాసంఘా లను కలుపుకొని దశలవారీ ఉద్యమం చేపడతామని హెచ్చ రించారు. రైతాంగ సమస్యలపై 27 తీర్మానాలను సమా వేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ సమావేశంలో సిటీ జన్స్ ఫోరం అధ్యక్షుడు కొండల్ రెడ్డి, టీఆర్ఎస్ నియోజక వర్గ ఇన్‌చార్జి అజయ్, సీపీఎం నేత మల్లేశం, బీఆర్ఎస్ కన్వీనర్ మామిళ్ల ఆంజనేయులు, మానవ హక్కుల వేదిక నేత హైమద్, తెలంగాణ రైతు రక్షణ సమితి జిల్లా అధ్య క్షుడు మైసయ్య యాదవ్, సిటీజన్స్ ఫోరం నాయకులు పీడీ ఆనందం, భాగయ్య, బీసీ సంఘం నేత బాలరాజ్ గౌడ్, జర్నలిస్టు సంఘాల నాయకులు సురేందర్ రెడ్డి, మెంగర్తి సుధాకర్, టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్రామి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవంబర్ 30లోగా ఎల్ఆర్ఎస్ పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలి...



ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్: సిద్దిపేట మున్సిపల్ పరి ధిలో పెండింగ్‌లో ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను నవం బర్ 30వ తేదీలోగా పరిష్కరించాలని సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్‌గౌడ్ అధికారులను ఆదేశించారు. శనివారం సిద్దిపేట పురపాలక సంఘ కార్యాలయంలో మున్సిపల్ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావే శంలో పన్నుల వసూళ్లు, ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరి ష్కారం, పారిశుద్ధ్య నిర్వహణపై సమీక్షించారు. ఈ సంద ర్భంగా కమిషనర్ మాట్లాడుతూ భువన్‌లో పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను సైతం త్వరితగతిన పరిష్కరించాలని సూచిం చారు. పన్నుల వసూళ్లలో సిద్దిపేట మున్సిపాలిటీ ముందం జలో ఉండేలా రెవెన్యూ అధికారులు, ఆర్ఐలు, వార్డు ఆఫీ సర్లు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, నిర్దేశించిన లక్ష్యాలను సమ స్వయంతో సాధించాలన్నారు. అధికారులు, వార్డు ఆఫీ సర్లు సమయపాలన పాటిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని, నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తప్ప వని హెచ్చరించారు. పట్టణ పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఈ సమావేశంలో మేనేజర్ శ్రీనివాస్, ఆర్ఓ బాలకృష్ణ, టిపిఓ ప్రవీణ్, ఆర్ఐలు భరద్వాజ్, ఎల్లారెడ్డి, టిపిబిఓ భరద్వాజ్, వార్డు ఆఫీసర్లు పాల్గొన్నారు.

ఘనంగా ఏఐటియుసి 107 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



ప్రజాపక్షం / సంగారెడ్డి : ఏఐటియుసి 107 వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లాలోని వివిధ పరిశ్రమలు ప్రభుత్వ ఆసుపత్రి డిపోల వద్ద సంగారెడ్డి పట్టణం మండలాల్లోని కార్మిక సంఘాల అద్దాల వద్ద ఏఐటి యుసి సంగారెడ్డి జిల్లా సమితి ఆధ్వర్యంలో ఆవిర్భావ దినో త్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జెండాలను ఆవిష్కరించి కార్మికుల హక్కుల కోసం పోరాటాన్ని కొనసాగించాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఏఐటియుసి సంగారెడ్డి జిల్లా అధ్యక్ష కార్యద ర్శులు ఎం ఏ.రెహ్మాన్ వెంకటరాజం మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న సంఘం ఏఐటియుసి అని అన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రస్తుతం ఆవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విదానలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికుల హక్కులను భంగం కలిగించే విదానాలను కేంద్ర ప్రభుత్వం కోసాగిస్తే రాబోయే కాలంలో కార్మికుల పక్షాన మరింత పెద్ద ఎత్తున ఉద్యమాలు పోరాటాలు, నిర్వహిస్తామని హెచ్చ రించారు. కార్మికుల హక్కులు ఉద్యోగ భద్రత ,వేతనాలు సంక్షేమం కోసం ఎల్‌టియుసి తన ఆవిర్భావంనుంచి నిరం తరం పోరాడుతోందని వారు తెలిపారు. కార్మికుల ఐక్యతను మరింత బలోపేతం చేసే హక్కుల సాదన కోసం ఉద్యమా లను ఉధృతం చేయాలని పిలుపు నిచ్చారు. 1920 అక్టోబర్ 31 ఏఐటియుసి ఆవిర్భావించిందని భారత దేశ కార్మిక వర్గా నికి హక్కుల సాధించడంలో ఎఐటియుసి కీలక పాత్ర పోషిం చిందని వారు వారు పేర్కొన్నారు. కార్మికుల హక్కుల పరిర క్షణ కోసం భవిష్యత్తులోనూ నిరంతరం పోరాటాలు కొనసా గిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు సంతోష్ కుమార్,గుప్తా , శంకరప్ప, ప్రభుత్వ ఆసుపత్రి నాయకులు భాను ప్రవీణ్ కుమార్ సుదాకర్, వాసు , పద్మ భరత్, లింగమయ్య, బిహె చ్ఎల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, రాజ్ కుమార్, సతీష్, ప్రవీణ్, ఆర్టీసి ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు విజయ్, గౌడ్, రాజు బోయిని ప్రసాద్ సునిత ,మానస,, శివ శంకర్, పాల్గొన్నారు.

భూముల సమస్యల శాశ్వత పరిష్కారం కోసమే భూభారతి-రీసర్వే

ప్రజాపక్షం/ సిద్దిపేట : సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం రామునిపట్ల గ్రామంలో శనివారం భూ భారతి రీ సర్వే ప్రక్రి యను జిల్లా కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హైమావతి మాట్లాడుతూ రాముని పట్ల గ్రామం 1120 ఎకరాలు విస్తీర్ణం కాబట్టి జిపిఓ, సర్వేయర్, రెవెన్యూ అధికారులు అధునాతన యంత్రం రోవర్ సహాయంతో రోజువారీగా 35 నుండి 40 ఎకరాలు సర్వే చేయడం జరుగుతుం దని తెలిపారు. 100 ఏళ్ల క్రితం భూముల సర్వే జరిగిందని మళ్లీ ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని భూములకు శాశ్వత పరిష్కారం అందించడం కోసం భూ భారతి రీ సర్వేను చేపట్టిందని, ముందుగా ప్రభుత్వ స్థలాలు, నక్ష బాటలు, చెరువులు, కుంటలు, అన్ని కొలిచాక పట్టా భూములను కొలవడం జరుగుతుందని తెలిపారు. పట్ట భూములు కొలిచే రోజు గురించి రైతులకు భూ యజమానులకు రెండు రోజుల ముందు గానే సమాచారం అందించాలని, భూములు రి సర్వే జరిగినప్పుడు భూ యజమానులు గమనించి ఏమైనా సందేహాలు అభ్యంతరాలు తెలిపితే మళ్లీ సర్వే చేయించుకోవాలని, పరిష్కారం కాకుంటే స్థానిక తాసిల్దార్ కు అర్జీ పెట్టుకుంటే 60 రోజుల్లోపు పరిష్కారం చూపుతామని సూచించారు. రైతులు, భూయజమానులు సర్వే జరుగుతున్నప్పుడు తప్పనిసరిగా ఎలాంటి పనులు ఉన్న పక్కన పెట్టి సర్వే చేయించుకోవాలని, హద్దుల సమస్యలు, సర్వే నంబర్లు గందరగోళం లాంటి సమస్యలు ఉన్నాయని అధికారులపై అగ్రహా నికి లోనూ కాకుండా సర్వే అధికారులకు సహకరించి మీ యొక్క భూమి కొలతలు సర్వే చేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు.జిల్లాలో మొదటి విడతలో 73 గ్రామాలు రెండో విడతలో ఇప్పటివరకు 30 గ్రామాలను సర్వే చేశామని జిల్లాలోని అన్ని రెవెన్యూ గ్రామాలు సర్వే చేయడం జరుగుతుందని భూ యజమానులు రైతులు సహక రించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సలీం, గ్రామ సర్పంచ్ భాగ్యలక్ష్మి , ఉప సర్పంచ్ బైటి శంకర్, సర్వే అధి కారులు గ్రామ ప్రజాప్రతినిధులు రైతులు తదితరులు ఉన్నారు.

మైనార్టీ కమిటీ అధ్యక్షుడిగా మహమ్మద్ అజ్గర్

ప్రజాపక్షం / నిజాంపేట్ : మైనార్టీల సంక్షేమం ముస్లిం సోద రుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతానని నిజాంపేట నూతన మైనార్టీ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ అజ్గర్ అన్నారు. శనివారం నిజాంపేట ముస్లిం మైనార్టీ సభ్యుల ఆధ్వ ర్యంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షు డిగా మహమ్మద్ అజ్గర్, కోశాధికారిగా మహమ్మద్ బాబు మియా, కార్యదర్శిగా మహమ్మద్ జాఫర్, ఉపాధ్యక్షుడిగా అబ్దుల్ పాషా, సలహాదారులుగా మహమ్మద్ నాయబ్, గౌస్ పాషా, అబ్దుల్ అజీజ్, సర్దార్‌లను ఎంపిక చేశారు. అనంతరం అధ్యక్షుడు అజ్గర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హు లందరికీ అందేలా తోడ్పడటంతోపాటు, మండల అభివృద్ధి కార్య క్రమాల్లో తనవంతు సహకారం అందిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ సభ్యులు మహమ్మద్ ఇబ్రహీం, రఫీ, ఖాసీం, మీర్జా, ఫాజిల్, అజీజ్ మియా, బాబు, రఫీల్ తదిత రులు పాల్గొన్నారు.

వ్యవసాయంపై అవగాహన కల్పిస్తున్న ఎఈఒ



ప్రజాపక్షం/జగదేవ్‌పూర్: మండల పరిధిలోని తిగుల్ గ్రామంలో శనివారం రేవిన్యూ,పోలీసుల ఆధ్వర్యంలో మానవ హక్కు దినో త్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఐ, సత్యనారాయణ, ఎఎస్ఐ సుభాష్ మాట్లాడుతూ చట్టాలపై ప్రజలు అవగాహన కలి గిఉండాలని తెలిపారు. కులమత వర్గ విభేదాలకు అతీతంగా సమానత్వ బావనతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రజిత పరశురాం, నాయకులు దయానందరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,ఐలయ్య, ఈశ్వర్, కనకయ్య, గ్రామస్థులు పాల్గొన్నారు.







ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు

ప్రజపక్షం/వాజేడు: గుమ్మెడిదొడ్డి గ్రామపంచాయితీలో శనివారం భారత ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

గోవిందరావుపేట: జాతీయ ఐక్యతకు ప్రతీకగా నిలిచిన సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని 5వ బెటాలియన్ టీజీఎస్పీ చల్వాయిలో ఏక్తా దివాస్ జాతీయ ఐక్యతాదినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు బెటాలియన్ కమాండెంట్ సి వి లక్ష్మీ కాంత రావు ఆధ్వర్యంలోనిర్వహించిన ఈ కార్యక్రమంలో సర్దార్ వల్లభ భాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు

ఎల్కతుర్తి : భారతరత్న సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని ఎల్కతుర్తి మండలం వల్భాపూర్ ఉన్నత పాఠశాలలో శనివారం జాతీయ ఐక్యత దినోత్సవాన్ని నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బద్దం సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

హనుమకొండ టౌన్ : హనుమకొండ నక్కలగుట్టలోని టీజీఎన్పీడీసీఎల్ ప్రధాన కార్యాలయంలో సర్దార్ వల్లభభాయ్ పటేల్ 151వ జయంతిని పురస్కరించుకుని శనివారం జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్లు వి. మోహన్ రావు, టి. మధుసూదన్, సి. ప్రభాకర్ ఉద్యోగులతో జాతీయ ఐక్యతా ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు దేశ ఐక్యత, సమగ్రత, భద్రతను కాపాడేందుకు తమను తాము అంకితం చేసుకుంటామని, ఈ సందేశాన్ని తోటి దేశ ప్రజల్లో వ్యాప్తి చేసేందుకు శాయశక్తులా కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

వెంకటాపూర్ : సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో మండల స్పెషల్ ఆఫీసర్ కొమురయ్య, తహసిల్దార్ గిరిబాబు, ఇంచార్జ్ ఎంపీడీవో షాజియా లతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మండల అధికారులు, సర్పంచ్ లు, పంచాయతీ కార్యదర్శులతో సిబ్బందితో కలిసి జాతి ఐక్యత, రాష్ట్రీయ ఏక్తా దినోత్సవ ప్రతిజ్ఞ చేశారు.

ఘనంగా ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలు







ప్రజాపక్షం/వెంకటాపురం(నూగురు): భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ 42 వర్ధంతి సందర్భంగా మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ ఘననివాళులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం సర్పంచ్ తాటి సరస్వతి, ఉప సర్పంచ్ షైక్ చిన్నీ, కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్ చిట్టెం సాయి, ఎస్సీ సెల్ అధ్యక్షులు చిట్యాల సాగర్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

గూడూరు; భారత మాజీ ప్రధానమంత్రి దివంగత ఇందిరా గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని శనివారం మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈకార్యక్రమానికి గూడూరు సర్పంచ్ సునీత కొమ్మాలు నాయక్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇందిరా గాంధీ దేశానికి అందించిన సేవలను స్మరించుకున్నారు.

మహదేవపూర్; మహనీయుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షుడు కట్కం అశోక్ అన్నారు.శనివారం మండలకేంద్రంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి,పర్దార్ వల్లభాయి పటేల్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఇరువురి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

**టేకుమట్లఃఃః